




# మనం

## ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం | 25 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 12


# కాంగ్రెస్ హయాంలో ఒక్క మెడికల్ కాలేజీ రాలేదు

- రూ. 7.50 కోట్లతో 50 పడకల హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన
- మెడికల్ కాలేజీ ఉత్తర్వులు అందించిన మంత్రి హరీష్ రావు
- రెండు సంవత్సరాల్లో 17 మెడికల్ కాలేజీలు, 8000 సీట్లు
- అడగకుండానే మహిళా పథకాలు అమలు
- ఢిల్లీలో అవార్డులు ఇచ్చి, గల్లీలో తిడుతున్న బిజెపి పెద్దలు
- 10 సీట్లు గెలిచి కెసిఆర్ కి బహుమతిగా ఇవ్వాలి
- ధాన్యాగారంగా సత్తుపల్లి నియోజకవర్గం
- ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్యపై ప్రశంసలు
- రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

వివరాలు 2లో..

# రైతు నాయకుడు కేసీఆర్




### - రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు

**కల్లూరు, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** పట్టణ కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఇరిగేషన్ కార్యాలయాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం కల్లూరు పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ నందు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన జరిగే ఆత్మీయ సమ్మేళన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆర్థిక మంత్రి హరీష్ రావు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎంపీ నామా నాగేశ్వరావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధి రెడ్డి జిల్లా అధ్యక్షులు తాతా మధు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. మండుటెండలో కూడా ఆత్మీయ సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.నిన్న జరిగిన అమిత్ షా మీటింగ్ కు రాని ప్రజలు మండుటెండలో కూడా మన మండలంలో జరిగే సగం మీటింగ్ కి వచ్చినంత మంది కూడా రాలేదని కేవలం పార్టీ మీద ఉన్న అభిమానం గౌరవంతో వచ్చారని అది బిఆర్ఎస్ సత్తా అని అర్థమవుతుందని అన్నారు.ఖమ్మం జిల్లాలో బిజెపికి డిపాజిట్ కూడా రాదని అది వాళ్ళకి తెలుసని అన్నారు.బిఆర్ అంబేద్కర్ అన్నట్లు నిజాన్ని ప్రచారంలో పెట్టకపోతే అబద్ధాలు నిజమయ్యే ప్రమాదం ఉందని అబద్ధాలు రాష్ట్రాన్ని, దేశాన్ని, ప్రపంచాన్ని నాశనం చేసే ప్రమాదం ఉంటుందని కనుక నిజాలు మళ్లీ మళ్లీ చెబుతూనే ఉండాలి అన్నారు. 2014-15లో రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో యాసంగి మొత్తం 14 లక్షల ఎకరాలు వేసిందని ఈ సంవత్సరం యాసంగి పంట 56 లక్షలు ఎకరాలు సాగైందంటే 4 రెట్లు పెరిగిందని దీన్నిబట్టి ఎంత అభివృద్ధి చెందిందో అర్థం అవుతుందని అన్నారు. అలాగే అప్పట్లో ధాన్యం విలువ 3600 కోట్లు. గత సంవత్సరం 26వేల600 కోట్లు. ఒక సంవత్సరం పంట విలువ దానికి కారణం 24 గంటల కరెంటు, సకాలంలో ఎరువులు, రైతుబంధు, రైతు భీమా, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల బాగవటం కారణమని,పంట పంటకు 5వేలు చొప్పున ఎకరానికి 10వేలు చొప్పున ఇస్తున్నామని, రైతు ప్రతి గింజకు తంటాలు లేకుండా కాంటాలు పెట్టారు. నమ్మకం కుదిరింది కాబట్టే యాసంగిలో 56 లక్షల ఎకరాల్లో వరి సాగయిందని, దేశంలోనే అత్యధిక పంట దిగుబడి మన రాష్ట్రం నుండి ఉందని అన్నారు.యఫ్ సి ఐ వారు దేశంలో 27 రాష్ట్రాల్లో ఎంత ధాన్యం కొంటున్నారో మన తెలంగాణలో అంత ధాన్యం 2లో...



సభలో ప్రసంగిస్తున్న ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య

# ఉన్న ఉద్యోగాలు పోయే.. కొత్తవి ఇవ్వకపాయే..

### నిరుద్యోగ నిరసన ర్యాలీలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మంత్రి పువ్వాడ పై రేవంత్ , రేణుక ఫైర్ కాంగ్రెస్‌లో జోష్ నింపిన ర్యాలీ



**ఖమ్మం, ఏప్రిల్ 24(మనం బ్యూరో) :** 9 ఏళ్లలో కొత్త ఉద్యోగాలు రాలేదు, ఉన్న ఉద్యోగాలు పోయాయంటూ కేసీఆర్ ప్రభుత్వంపై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. ఖమ్మంలో నిరుద్యోగ నిరసన ర్యాలీ సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ ర్యాలీ నగరంలోని ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల ఏరియా వద్ద ప్రారంభమైంది. అక్కడ నుండి జెడ్పీ సెంటర్ , వైరా రోడ్ మీదుగా పాత బస్టాండ్ సెంటర్ వరకు చేరుకుంది. అక్కడ జరిగిన కార్నర్ మీటింగ్‌లో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. రాష్ట్రంలో 50లక్షల మంది విద్యార్థి నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండి పడ్డారు. 1969లో మా ఉద్యోగాలు మాకు కావాలంటూ తెలంగాణ ఉద్యమం ఖమ్మం జిల్లాలోనే మొదలైంది. ఆ తర్వాత మలి దశ ఉద్యమం కూడా ఇక్కడ నుంచే మొదలైందని రానున్న ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పతనం కూడా ఇక్కడ నుంచే ప్రారంభం కావాలన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత 1లక్ష 7వేలు ఖాళీలు ఉన్నాయని కేసీఆర్ అసెంబ్లీలో చెప్పారని , ఇటీవల 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని బిస్వాల్ కమిటీ నివేదిక ఇచ్చిందని , తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలన లో ఉన్న ఉద్యోగాలు పోయాయి తప్ప.. కొత్త ఉద్యోగాలు రాలేదన్నారు. 80వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామంటే కేసీఆర్ మారిండేమో అనుకున్నామని , కానీ ఇవాళ జరిగిందేంటో మీకు తెలిసిందే...రాష్ట్రంలో పదో 2లో...



# 50 పడకల ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన.

## ముఖ్య అతిథిగా ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,

**కల్లూరు టౌన్ ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరులో సోమవారం ఆర్థిక శాఖా ,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, పువ్వాడ అజయ్ కుమార్. హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా కల్లూరు చేరుకుని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,చేశారు, కల్లూరు మండల కేంద్రంలో రూ.10.50 కోట్లతో నిర్మింకానున్న 50 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం, కల్లూరులో రూ.1.93 కోట్లతో నూతనంగా నిర్మించనున్న పర్యవేక్షక ఇంజనీర్, నీటి పారుదల శాఖ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్ నందు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు.మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలూ ను వివరించారు.సత్తుపల్లి నియోజక వర్గంలో 100 పడకల ఆసుపత్రి తో పాటు అదే నియోజక వర్గంలో ఉన్న కల్లూరు ,పెనుబల్లి మండలం లో కలిపి 100 పడకల ఆసుపత్రి నిర్మించడం ఈ నియోజక ప్రజల కోసమేనని , అంతే కాకుండా ఇంకా రైతుల కోసం రైతు బంధు,ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది అని త్వరలో సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభం కానున్న సందర్భంలో ఒక్క ఎకరం కూడా నీరు లేక వృధా కాదని అన్నారు.ఈ నియోజక వర్గంలో అభివృద్ధికై నిరంతరం పోరాడే వ్యక్తి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,పార్థసారధి రెడ్డి, ఎంపీ నామా నాగేశ్వరరావు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఏం ఎల్ సి తాత మధు,సర్పంచ్ లక్కినేని నీరజ రఘు,కల్లూరు మండల తెరాస అధ్యక్షుడు పలేపు రామారావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సందీప్‌కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**కారేపల్లి రూరల్, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** చీమలపాడు ఆత్మీయ సమ్మేళనం లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన మహారాష్ట్ర వలస కూలి సందీప్ కు సోమవారం మండల టిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. చీమలపాడు లో జరిగిన దశదినకర్మలకు హాజరై సందీప్ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ మాట్లాడుతూ ఘటన జరగడం బాధాకరమైన విషయమని మృతి చెందిన సందీప్ ను తిరిగి తీసుకురాలేకపోయిన కుటుంబ సభ్యులకు మాత్రం టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. నాలోని బాధితులు అందరికీ ఒకవైపు పార్టీ మరొకవైపు ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్ట్సు పుష్పాల రామారావు, సర్పంచ్ లు మాలోత్ కిషోర్, బాణోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య, నాయకులు బత్తుల శ్రీనివాస్, సీపీఎం నాయకులు భూక్య వీరభద్రం, నరేంద్ర, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారిపై ఆగి ఉన్న ఆటోని లారీ వచ్చి ఢీకొనడంతో గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మరణించడం జరిగింది మరణించిన వ్యక్తి ఎరుపు రంగు టీ షర్టు ధరించి ఉన్నాడు మరణించిన వ్యక్తి వివరాలు తెలిస్తే లక్ష్మీదేవిపల్లి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని ,చుంచుపల్లి సర్కిల్ సీఐ 8712682031, లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ 8712682035 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.



# కాంగ్రెస్ హయాంలో ఒక్క మెడికల్ కాలేజీ రాలేదు

### – రూ. 7.50 కోట్లతో 50 పడకల హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన
### – మెడికల్ కాలేజీ ఉత్తర్వులు అందించిన మంత్రి హరీష్ రావు

**సత్తుపల్లి, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** పెనుబల్లి మండల కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ 1974 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఆధ్వర్యంలో నిర్మించబడింది. ప్రస్తుతం ఈ హాస్పటల్ చాలా భాగం శిథిలావస్థలో ఉండడంతో దీని పునరుద్ధరణకు స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభ్యర్థన మేరకు ఆరు నెలల క్రితం ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు 50 పడకల ఆస్పటల్ భవన నిర్మాణానికి 7.50 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. సోమవారం ఈ నూతన భవన నిర్మాణానికి ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ...గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ఖమ్మం జిల్లాలో ఎంతోమంది కాంగ్రెస్ నాయకులు ఉన్న ఒక మెడికల్ కాలేజీ కూడా ఈ జిల్లాకు తీసుకురాలేక పోయారని మంత్రి హరీష్ రావు అన్నారు. ఖమ్మంలో పట్టణంలో మెడికల్ కాలేజీ శాంక్షన్ అయిందని తెలియజేస్తూ, దాని ఉత్తర్వులను స్టేజి మీదనే రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు మంత్రి హరీష్ రావు అందించారు. అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలంటే ఖమ్మం జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఉండాలని మంత్రి అజయ్, ఎంపీ నామ నాగేశ్వరరావు పట్టుబట్టి అడగడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో ఖమ్మానికి మెడికల్ కాలేజీ వచ్చిందని అన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అటు కొత్తగూడెంలో గాని ఇటు ఖమ్మంలో కానీ ఇప్పటివరకు ఒక మెడికల్ కాలేజీ కట్టలేదని, ఇప్పుడు రెండు మెడికల్ కాలేజీలు ఖమ్మం కొత్తగూడెంలో ఏర్పాటు చేశామని, వచ్చే జూలై నెలలో క్లాసులు కూడా ప్రారంభమవుతాయని, తెలంగాణ రాష్ట్రం రాకముందు 2950 ఎంబిబిఎస్ సీట్లు ఉంటే ఈరోజు తెలంగాణ రాష్ట్రం మొత్తం 8 వేల ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 20 సంవత్సరాలకు ఒక మెడికల్ కాలేజీ వస్తే, తెలంగాణ ప్రభుత్వంలో రెండు సంవత్సరాలలో 17 మెడికల్ కాలేజీలు అందుబాటులోకి తెచ్చామని, బీసీ సీట్లు డబల్ చేశారని, సూపర్ స్పెషాలిటీ సీట్లు డబల్ చేశారని, ఖమ్మంలో గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ, బీఎస్సీ పారామెడికల్ కాలేజీ ఈ సంవత్సరం నుంచి అందుబాటులో ఉంటాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు కళ్యాణ్ లక్ష్మి, ఆరోగ్య లక్ష్మి, ఆరోగ్య మహిళ, కెసిఆర్ కిట్, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ మిషన్ భగీరథ, గృహలక్ష్మి పథకం కూడా ఎక్కువ పథకాలు అమలు చేస్తున్నారని, ఈ పథకాలు అన్నిటికీ కెసిఆర్ కి ఎవరు దరఖాస్తులు పెట్టలేదని కానీ మన ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ఏం కావాలో ఆలోచించి ఈ పథకాలన్నీ పెట్టారని, కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 30 లక్షల కళ్ళజోళ్ళు ఉచితంగా అందించామని, 2000 పెన్షన్ ఇస్తున్నామని, రైతుబంధు ఇస్తున్నామని, కెసిఆర్ ప్రభుత్వ పథకాలు సంక్షేమ ఫలాలు అందని ఇల్లు ఒక్కటి కూడా తెలంగాణ రాష్ట్రంలో లేదని, బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఢిల్లీలో అవార్డు ఇచ్చి అమిత్ షా గల్లీలో తిట్టి వెళ్ళాడని, దేశంలో అత్యధిక ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు వచ్చిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని అయితే అవార్డులు ఇచ్చేది నిజమా గల్లీలో తిట్టేది నిజమా, అని బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర అమలు చేసే పథకాలన్నిటిని బిజెపి ప్రభుత్వం కాపీ కొట్టి దేశం మొత్తం అమలు చేస్తుందని ఎద్దేవా చేశారు. రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లో ఖమ్మం జిల్లాలోని పది అసెంబ్లీ సీట్లను టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు బహుమతిగా ఇవ్వాలని, మరొక మూడు నెలల్లో సీతారామ ప్రాజెక్టు నీళ్ల ద్వారా సత్తుపల్లి నియోజకవర్గం లోని చెరువులను నింపుతాయని, దీనితో రెండు పంటల పండి ఖమ్మం జిల్లా ఒక ధాన్యకారంగా మారుతుందని, నిజమైన దైవభక్తి కేసీఆర్ కి ఉన్నదని అందుకే రాష్ట్రంలో కట్టే అన్ని ప్రాజెక్టులకు దేవుళ్ళ పేర్లు పెట్టారని, కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా రాముల వారి కళ్యాణానికి దయ వల్ల అన్ని పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి, వద్దిరాజు రవిచంద్ర, తెలంగాణ వైద్య విధాన ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కలెక్టర్ వి.పి.గౌతమ్, స్థానిక ప్రజాప్రతినిధులు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల సాంబశివరావు, జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, ఎంపీపీ మాజీ ఎంపిటీసీ కోటగిరి సుధాకర్ బాబు, పెనుబల్లి సర్పంచ్ తావు, సర్పంచ్ల అధ్యక్షుడు అశోక్ కుమార్ పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు....



# ఉన్న ఉద్యోగాలు పోయే...

(మొదటి పేజీ తరువాయి)

తరగతి ప్రశ్నాపత్రాలు బజార్లో దొరుకుతున్నాయి.. టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయి... విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. పేపర్ లీక్ విషయం పంపకాల్లో తేడాలు వచ్చి విషయం బయటపడింది తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసిందేం లేదన్నారు. మేం నిలదీస్తే విచారణ అధికారులు మాకు నోటీసులు ఇచ్చారని , కొడుకును మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటే కేసీఆర్ నాకు నోటీసులు పంపిండు..నాపై ఇప్పటికే..130 కేసులు పెట్టినవ్ కేసీఆర్... ఇంతకంటే ఇంకేం చేస్తావని రేవంత్ ప్రశ్నించారు. హైదరాబాద్ లో జరిగే నిరుద్యోగ నిరసన సభకు ప్రియాంక గాంధీ హాజరవుతారని , ఆ సభను విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా ప్రజలను కోరుతున్నా అన్నారు. ఖమ్మం జిల్లాలో ఒంటి కన్ను శివరాసన్ ను పాతాళానికి తొక్కేయాలంటూ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై రేవంత్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ లీడర్ ముస్తఫా మీద పీడీ యాక్ట్ పెటావ్ ఇంత కంటే ఇంకేం చేస్తావని రేవంత్ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి 10 అసెంబ్లీ సీట్లు కాంగ్రెస్ కు ఇవ్వండి.... రాష్ట్రంలో నూటికి 90 సీట్లు తెచ్చే బాధ్యత మేం తీసుకుంటామన్నారు. కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. నేను ఎప్పుడు ఖమ్మం వచ్చిన పోలీసులు ఆంక్షలు పెడుతున్నారని, ఇవి చేతి గాజులు కావని విష్ణు చక్రాలని మంత్రి అజయ్ కుమార్ గుర్తుంచుకోవాలని రేణుక తెలిపారు. తమ్ముడు రేవంత్ అని సంబొందించారు. సీఎం రేవంత్ అని నినదించగా ప్రజల డిమాండ్ అంటూ రేణుక తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు వి. హనుమంతరావు, సంబాని చంద్రశేఖర్, షబ్బీర్ అలీ, మల్లు రవి, వెం నరేందర్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే వీరయ్య, బలరాం నాయక్, అంజన్ రాజు, రాజయ్య, రాముల నాయక్, పోట్ల నాగేశ్వర రావు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు బల్ మురి వెంకట్, మానవతా రాయ్ , జావీద్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలకు అతీతంగా రేవంత్ కోసం అభిమానులు తరలి వచ్చారు.



# "గ్రీవెన్స్ డే"లో అందిన దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

## – అడిషనల్ కలెక్టర్ ఎన్. మధుసూదన్



**ఖమ్మం, ఏప్రిల్ 24 (మనం బ్యూరో) :**
"గ్రీవెన్స్ డే"లో అందిన దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఎన్.మదుసూదన్ సంబంధిత శాఖల జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అర్జీదారులనుండి స్వీకరించి తగు చర్య నిమిత్తం ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. తల్లాడ మండలం బస్వాపురం గ్రామంకు చెందిన శీలం బసవేశ్వరి తనకు వచ్చే వితంతు ఫించను నిలుపుదల చేయడం జరిగినది అట్టి ఫించను పునరుద్ధరించగలరని సమర్పించిన దరఖాస్తును, మధిర మండలం రొంపిమళ్ళ గ్రామంకు చెందిన తడికమళ్ళ అచ్చారావు తనకు వచ్చే వృధ్ధాప్య పించను నిలుపుదల చేయడం జరిగినదని, పించను పునరుద్ధరించగలరని సమర్పించన దరఖాస్తును, మధిర మండలం మల్లారం గ్రామంకు చెందిన కంచర్ల సత్యనారాయణచారీ తనకు 56 సంవత్సరముల వ్యయస్సులో కూలీ పనిచేసుకొని జీవనం కొనసాగిస్తున్నానని తాను షుగర్ వ్యాధితో బాదపడుతున్నానని తనకు ఆసరా పించను మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును, నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెంకు చెందిన పిల్లుట్ల కొండయ్య తను వికలాంగుడినని, తనకు వచ్చే వికలాంగుల పింఛను రావడం లేదని అట్టి ఫించను పునరుద్ధరించగలరని సమర్పించిన దరఖాస్తులను పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సూచించినారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గోపాలపురంకు చెందిన వికలాంగుడు దేవసాని మురళి తనకు మూడు చక్రముల మోటారు వాహనం ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును జిల్లా సంక్షేమ శాఖ అధికారికి తగు చర్యనిమిత్తం సూచించారు. తల్లాడ గ్రామ పంచాయితీ 3 వ వార్డు మల్లారం రోడ్ బాలబారతి స్కూల్ ఏరియా వాసులు తమ నివాసాల వద్ద చేపల దుకాణం, చికెన్ షాపుల వ్యవర్థాలు వేయడం వల్లన దుర్వాసనతో అపరిశుభ్రవాతావరణంతో ఇబ్బందులకు గురికావడం జరుగుచున్నదని, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపర్చి చెత్తకుండీలను ఏర్పాటు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం జిల్లా పంచాయితీ అధికారికి సూచించినారు. చింతకాని మండలం నాగులవంచ గ్రామంకు చెందిన బిళ్ళకంటి సైదులు తన స్వార్జితం అయిన ఇంటి స్థలం ఇద్దరు కుమారులు, కుమార్తెలకు పంచగా తన పేరున 65 గజముల స్థలం ఉంచుకోవడం జరిగినదని, అట్టి స్థలంలో తాను ఇల్లు నిర్మించుకొనుటకు తన కుమారులు అంగీకరించుట లేదని తాను పక్షవాతంతో ఇబ్బందులు పడుతున్నాని కుమారులు పోషణ సైతం పట్టించుకోవటం లేదని తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం విచారణ చేసి తగు చర్యలకై రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచిండమైనది. కొణిజర్ల మండలం కొణిజర్లకు చెందిన దొడ్డ వెంకటేశ్వర్లు తమ తల్లిగారు దొడ్డ సశిరేఖ పేరున సర్వేనెం.96.ఏలో 1.11 కుంటలు, 96 బి.లో 20 కుంటలు, 279 ఏలో 3.35 కుంటలు మేరక, 279 బిలో6.20 కుంటలు మేరక కలదని అట్టి భూమిని ఇద్దరు అన్న తమ్ములు సరిసమానంగా పంచుకోవడం జరిగినదని, అట్టి భూమిని కొంత మంది ఆక్రమించుకోవడం జరిగినదని సర్వేచేయించి తమకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం సర్వేల్యాండ్ ఏ.డికి సూచించడమైనది. "గ్రీవెన్స్ డే"లో ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్రనాద్, జిల్లా ఉపాధి కల్పనాధికారి కె.శ్రీరామ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పొరపాటు అధికారి చేస్తే శిక్ష కూలీలు అనుభవించాలా

## – ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి



**భద్రాచలం, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :**
గత సంవత్సరం ఉపాధి పనులు చేసిన కూలీలకు చెల్లించవలసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, భద్రాచలం పంచాయతీ పరిధిలో ఉపాధి కూలీలకు కొత్తగా పనులు చూపించాలని, ఉపాధి పథకం అమలుపై పంచాయతీలోని అన్ని మారుమూల కాలనీలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ కార్యక్రమము సందర్భంగా జరిగిన గ్రామసభ సందర్భంగా అధికారులకు వినతిపత్రం అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఉపాధి పనులు చేసిన కూలీలకు బిల్లులు చెల్లించలేదని, ఆనాటి టెక్నికల్ అసిస్టెంట్ గా ఉన్న అధికారి తప్పిదం వల్ల ఉపాధి కూలీలకు డబ్బులు రాలేదని 'అధికారి తప్పు చేస్తే కూలీలు శిక్ష అనుభవించాలా..! అని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఎంపీ కాలనీకి అన్నపూర్ణ గ్రూపు కు చెందిన కూలీలు చిలకలపల్లి జ్యోతి, కొండ రమణ అను కూలీలకు 48 రోజులు కూలి డబ్బులు రావాల్సి ఉందని, ఆ గ్రూపులోని ఇతర సభ్యులకు 12 రోజులు చొప్పున కూలి డబ్బులు చెల్లించాలని.. ఆనాటి టెక్నికల్ అసిస్టెంట్ గా ఉన్న అధికారి సక్రమంగా మస్టర్లు, ఎంబి రికార్డులు రాయకపోవడం, వాటిని అప్లోడ్ చేయకపోవడం కారణంగా కూలి డబ్బులు ఆగిపోయి చేసిన కష్టానికి డబ్బు రాక ఉపాధి కూలీలు తీవ్ర ఆవేదన చెందారని అన్నారు. ఈ అంశంపై సోషల్ ఆడిట్ సభలో అధికారులను అడగగా తక్షణమే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని మండల స్పెషల్ అధికారి నాగలక్ష్మి, పంచాయతీ ఈవో వెంకటేశ్వరరావు లు హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం పై విస్తృతంగా ప్రచారం నిర్వహించి, పని అడిగిన వారందరికీ తేలికపాటి పనులు చూపించాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తూము రాదా, జ్యోతి ,రమణ పాల్గొన్నారు.

# మత కలహాలు రేపే వ్యాఖ్యలు అమిత్ షా చేయటం బాధాకరం




**దమ్మపేట, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో సిపిఐ ఆఫీసులో జరిగిన పత్రికలు సమావేశంలో చేవెళ్ల బీజేపీ బహిరంగ సభలో ముస్లిం రిజర్వేషన్ పై వ్యాఖ్యలను ఖండిస్తూ సిపిఐ అనుబంధ సంఘం ఇన్సాఫ్ కమిటీ, మరియు ముస్లిం మైనారిటీ సంచార సంఘం, తరపున ఖండించడం జరిగింది ఈ సందర్భంగా ఇన్సాఫ్ కమిటీ మండల అధ్యక్షులు, మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ దస్తగీర్, మైనారిటీ సంచార సంఘం అధ్యక్షులు షేక్ అబ్దుల్ గౌస్, ముస్లిం మైనారిటీ సంఘం నాయకులు షేక్ గోరె మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయి భాయి గా పిలువపడే హిందూస్తాన్ లో మతకలహాలు రేపే వ్యాఖ్యలు అమీత్ షా చేయడం బాధాకరమని అన్నారు స్వాతంత్ర దేశంలో అందరూ జీవించే హక్కు ఉందని అన్నారు భారత స్వాతంత్ర ఉద్యమంలో అసువులు బాసిన ముస్లిం పెద్దల త్యాగాన్ని కూడా ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు మేము కూడా ఇక్కడే పుట్టేం ఇక్కడే చస్తాం ఇక్కడ ఎవరి మతాలను వారు గౌరవించుకుంటూ బ్రతుకుతుంటే అన్నాతమ్ముళ్లు లా బ్రతుకుతున్న ముస్లిం ల పై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం ముస్లిం మైనారిటీ ల హక్కు రిజర్వేషన్ అని దానిని తీసివేస్తాం అనడం దుర్మార్గ చర్యగా భావిస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమం లో మసీద్ కమిటీ సభ్యులు ఫెరోజ్, షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం వైపు కదం తొక్కిన కాంగ్రెస్ నేతలు

## – జెండా ఊపి కాన్వాయ్‌ని ప్రారంభించిన పొదేం వీరయ్య



**భద్రాచలం, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** నిరుద్యోగుల ఆత్మగౌరవ పోరాటానికి కదంతొక్కడానికి నిరుద్యోగగళాన్ని వినిపించడానికి విద్యార్థులు,నిరుద్యోగులు, అనుభంధసంఘాల సమన్వయంతో భారీర్యాలీ దిశగా కాంగ్రెస్ పీసీసీ చీఫ్–ప్రశ్నించేగొంతుక ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో జిల్లా అధ్యక్షులు పొదేం వీరయ్య నాయకత్వంలో సోమవారం నాడు ఖమ్మం నడిబొడ్డున జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయడానికై నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ శ్రేణుల సమన్వయంతో బయలుదేరిన టి పి సి సి సభ్యులు బుడగం శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,పినపక నియోజకవర్గ నాయకులు బట్ట విజయ్ గాంధీ,సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చింతరేల సుధీర్,పినపాక మండల అధ్యక్షులు పిరునకి నవీన్,ఉబ్బ వేణు,కొత్త శ్రీను,పిలక వెంకటరమణారెడ్డి, భజన సతీష్,బర్ల నాగమణి, మాజి జెడ్పిటిసిలు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన జిల్లా రైతుబంధు సభ్యులు జోగేశ్వరరావు



**దమ్మపేట, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** దమ్మపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలానికి చెందిన జిల్లా రైతు బంద్ సమితి సభ్యులు మరియు సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు ఖమ్మం జిల్లాసత్తుపల్లి నియోజకవర్గం లో కల్లూరు మండలం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు మరియు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పువ్వాడఅజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు రైతు సమస్యలపై మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ కోటి తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో 'హార్వెస్ట్' కు బంగారు పతకాలు



**ఖమ్మం టౌన్, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** ఎస్.ఓ.ఎఫ్ ఆధ్వర్యంలో 2022-23 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ (ఐ.ఎం.ఓ) వారు నిర్వహించిన పరీక్షలో తమ విద్యార్థులు 52 బంగారు పతకాలు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల్లో గణిత శాస్త్రం పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలపడం కోసం ప్రతిష్టాత్మక ఎస్.ఓ.ఎఫ్ వారు సంబంధిత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 1వ తరగతిలో బి. ప్రణవ్‌తేజ్ పాఠశాల ప్రథమ స్థాయి, 2వ తరగతిలో సాయి యువన్, 3వ తరగతిలో ఎం.డి. అమీర్ అలీఖాన్, 4వ తరగతిలో కె. మాన్విక్, 5వ తరగతిలో లలిత్, 6వ తరగతిలో జి. అర్జున్, 7వ తరగతిలో ఆర్. లక్ష్మి శ్రావణి, 8వ తరగతిలో రిషిత్, 9వ తరగతిలో ఎం. జ్యోత్స్నలు పాఠశాలలో ప్రథమ స్థాయిలో నిలిచారన్నారు. సోమవారం పాఠశాల ఆవరణలో హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డిలు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఐఐటీ ఇన్‌చార్జ్‌లు ఉమామహేశ్వరరావు, నాగరాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఐడిఓసి కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

**– జిల్లా కలెక్టర్ అనుదీప్**
**–ప్రతి సోమవారం బయోమెట్రిక్ హాజరుపై సమీక్ష**
**– మున్సిపాల్టీలు , గ్రామ పంచాయతీల్లో రీడింగ్ రూములు ఏర్పాటు**



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 24 (మనం ప్రతినిధి) :** ఐడిఓసి కార్యాలయంలోని అన్ని శాఖల సిబ్బంది బయోమెట్రిక్ హాజరులో ఇన్ , అవుట్ తప్పనిసరిగా వేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . సోమవారం బడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో బయోమెట్రిక్ హాజరు , ఆరోగ్యమహిళ , కంటివెలుగు , దళితబంధు , రెండవ విడత గొర్రెల పంపిణీ , మున్సిపాల్టీలు , గ్రామపంచాయతీల్లో రీడింగ్ రూములు ఏర్పాటు తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బంది సమయ పాలన పాటించు విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు . ప్రతి సోమవారం బయోమెట్రిక్ హాజరుపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని , తదుపరి బయోమెట్రిక్ హాజరు ప్రకారం వేతనాలు చెల్లించు విధంగా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. సిబ్బంది తప్పనిసరిగా ఇన్ , అవుట్ బయోమెట్రిక్ వేయాలని ఆయన పేర్కొన్నారు . మున్సిపాల్టీలు , గ్రామ పంచాయతీల్లో రీడింగ్ రూములు ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టాలని యంపిడిఓలను ఆదేశించారు . ప్రజల్లో పఠనాశక్తిని పెంపొందించడానికి ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీలు , మున్సిపాల్టీలలో రీడింగ్ రూములు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన గుర్తు చేశారు . మున్సిపాల్టీల అభివృద్ధికి ముఖ్యమంత్రి హామీ మేరకు చేపట్టాల్సిన పనులపై అంచనా నివేదికలు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు . పనులను వేగవంతం చేయాలని , ప్రతి వారం సమీక్ష నిర్వహించడం జరుగుతుందని , పురోగతిపై నివేదికలు అందచేయాలని చెప్పారు . ముర్రేడువాగుపై నిర్మిస్తున్న రెండవ వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జాతీయ రహదారుల డిఈకి సూచించారు . ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని , ప్రధాన్యతను గమనించి సత్వరమే పూర్తి చేయు విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు . పెండింగ్ ఉన్న 21 దళితబంధు యూనిట్లుకు నిధులు మంజూరు చేయాలని ఎస్సీ కార్పోరేషన్ ఈడిని ఆదేశించారు . మున్సిపాల్టీలలో నిర్మించిన వైకుంఠ దామాలకు , రామవరంలో నిర్వహించాల్సిన బయో మైనింగ్కు విద్యుత్ సౌకర్యం కల్పించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు . 2 వ విడత గొర్రెల విడత పంపిణికి ఎంపిక చేసిన లబ్దిదారులు వాటా చెల్లించు విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు . ఎంపిక చేసిన లబ్దిదారుల విచారణ ప్రక్రియ , లబ్దిదారుల వివరాలు ఆన్లైన్ చేయుట పూర్తి చేయాలని చెప్పారు . పశుసంవర్ధక అధికారులు యంపడిఓలను , తహసిల్దార్లను సంప్రదించి లబ్దిదారుల విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు . ఎంపిక చేసిన లబ్దిదారులకు కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని తహసిల్దారులను ఆదేశించారు . ఆరోగ్య మహిళా కేంద్రాల్లో వైద్య సేవలను సమీక్షించిన కలెక్టర్ ఆరు వారాల్లో 2635 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు . క్యాన్సర్ అనుమానం ఉన్న 9 మందిలో నలుగురికి వైద్య పరీక్షలు నిర్వహించామని , ఎలాంటి లక్షణాలు లేవని చెప్పారు . మిగిలిన ఐదుగురికి వైద్య పరీక్షలు నిర్వహించు విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు . కంటివెలుగు కారక్రమంలో ఇప్పటి వరకు 338281 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు . రీడింగ్ కంటి అద్దాలు అవసరమైన 75588 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామని , ప్రిస్కిప్షన్ కంటి అద్దాలు అవసరమైన వారికి 14 వేల కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు చెప్పారు . 4 వేల కంటి అద్దాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు . 314 గ్రామ పంచాయతీలు , 96 వార్డుల్లో కంటివెలుగు క్యాంపులు పూర్తి చేసినట్లు చెప్పారు . భద్రాచలం , సారపాకల్లో కంటి వెలుగు కార్యక్రమానికి అదనపు టీములను ఏర్పాటు చేయాలని చెప్పారు . కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించుటకు జాబితా సిద్ధం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మే 5న ఆదివాసీ గిరిజన సంఘం బహిరంగ సభను విజయవంతం చేయండి

**– సీపీఎం జిల్లా కార్యదర్శి కొక్కెరపాటి పుల్లయ్య**




దమ్మపేట, ఏప్రిల్ 24 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో 24సోమవారం నాడు. సిపిఎం పార్టీ. దమ్మ పేట మండలపార్టీ జనరల్ బాడీ సమావేశం. పార్టీ ఆఫీసు. సుందరయ్య భవనంలో. జరిగింది ఈ సందర్భంగా సీనియర్ నాయకులు. యంద్రాతి అప్పారావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ. కార్యదర్శి నియోజకవర్ వర్గ సభ్యులు. కొక్కెరపాటిపుల్లయ్య గారు. ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ. ఛలో. భద్రాచలం. మే. 5. వతేదీనజరిగే. బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.మే. నెల. 5. వ తేదీన ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. అసందర్భంగా భద్రాచలంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయటం జరిగింది. అని ఆసభలో. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు. బృందాకరత్. రాష్ట్ర కార్యదర్శి. తమ్మినేని వీరభద్రం. రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు. మిడియం బాబూరావు తదితర నాయకులు పాల్గొంటున్నారు. రాష్ట్రంలోగిరిజనులుఎదొర్కంటున్న అన్ని రకాల సమస్య లు పరిష్కారం కోసం చర్చించి. పోరాటాల కార్యాచరణను ఖరారు చేయటం జరుగుతుంది.అదేవిధంగా పోడు భూములకు పట్టాలు అందరికీ ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి. నరేంద్రమోడీ. పరిపాలన. ప్ర జా వ్యతిరేకపాలనచేస్తుంది నేలపై భారాలువోపుతూవుంది. మత ఘర్షణలు. సృష్టించి. కార్పోరేట్ లకు. లాభాలు చేకూర్చుతుంది అనిఇటువంటి బిజెపి నుంచి. తెలంగాణా గడ్డ పై అడుగు పెట్టనవ్వవద్దు అన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్ షా. ముస్లిం ల రిజర్వేషన్లు రద్దు చేయాలని అంటున్నారు. దీనిని చాలా తీవ్రంగా ఖండిస్తూ న్నాం.అమీత్ షా వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.సమ్మె చేస్తున్న. గ్రామ దీపికల వారి డిమాండ్ల పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వం చేయాలని కోరారు.ఇంకా ఈసమావేశంలో. సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీ నివాస్ రావు. జిల్లా కమిటీ సభ్యులు దొడ్డాలక్ష్మినరాయణ. పిల్లి నాయుడు మోరంపూడికేశవరావు. కొప్పు ల. శ్రీ నివాస్ రావు బోగ్యం నరసింహ రావు. కొలిక్కి పోగుశ్రీనివాసరావు, పెనుబల్లినానారావు. రావులశోభన్ బాబు. మోరంపూడిసూర్యనారాయణ, పి కాంతారావు. కే. వెంకటేశ్వర రావు. కూరం. సూర్యా నారాయణ. గోపిరాజు. పెద్ద కాపు పి లక్ష్మణ రావు. నాగేశ్వరరావు, బ్రహ్మ య్య. రావి. వీరవెంకట రావు. హెచ్ మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలి

**– బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సురేష్**

**ఏన్కూరు, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రతి కార్యకర్త తమ ఇంటిపై బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, వైరా నియోజకవర్గ శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన శుభ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం 8 గంటలలోపు ప్రతి పల్లెలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు మేడ ధర్మారావు,



గార్లఒడ్డు దేవస్థాన చైర్మన్ భూక్య చందులాల్, సర్పంచులు భూక్య కాంతి బాలాజీ, గూగులోతు ప్రసాద్, యూత్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జెర్రిపోతుల సుందర్ రావు, భూక్య కిషన్ నాయక్, లకావత్ దుదియా, ఈశ్వర్ నాయక్, వినోద్ కుమార్, నాగరాజు, ఇసన్నపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం బోగ్గంరాజుల గుంపులో కోటి 90 లక్షల బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు బోగ్గంరాజులగుంపు – లింగాలపల్లి మార్గం కొన్ని ఎండ్లగ రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందీ పడుతుండటంతో 2018 ఎన్నికల సమయంలో ప్రచారానికి వెళ్లిన సందర్భంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గారిని గ్రామస్థులు అడగడంతో తప్పకుండా రోడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ..ఇచ్చిన హామీ ప్రకారం కోటి 90 లక్షలు నిధులు మంజూరు చేయించి ఈరోజు స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్థులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని ప్రతి ఒక్కరు ఇది గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు అలాగే ప్రతి గ్రామంలో 80% శాతం రోడ్లు పూర్తి అయ్యాయని ఆయన గుర్తు చేశారు మారుమూల ప్రాంతాల సైతం అభివృద్ధి జరిగిందని ఆయన అన్నారు గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు తదనంతరం శాలువాతో సత్కరించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,ఎంపీపీ సోయం ప్రసాద్, కొయ్యల అచ్యుత్ రావు, సర్పంచ్ లు వాడే జయ లక్ష్మి,సున్నం రాము, దమ్మపేట ఉప సర్పంచ్ దారా యుగంధర్, సోయం రాజు,వాడే శ్రీను,మన్నెం అప్పారావు,పొట్ట లక్ష్మడు,ప్రసాద్,అబ్దుల్ జిన్నా,బాల శ్రీను, గండికోట లక్ష్మణ్ రావు, జారే జగదీష్,మహాలక్ష్మి, పొట్ట శ్రీను,సైదులు,గ్రామ పెద్దలు,మహిళలు ,యువకులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని తక్షణమే కాంటాలు వేయాలి

**– సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి డిమాండ్**



**నేలకొండపల్లి, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** ఆదివారం అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో తక్షణమే కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని మక్కలను, మామిడి తోటలను సోమవారం సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ప్రభుత్వము, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఆరుగాలం కష్టించి పంటలు పండించిన అన్నదాతకు అకాల వర్షం రూపంలో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికంది నెల రోజులు కావస్తున్న సకాలంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో పాటు కాంటాలు వేసిన బస్తాలను మిల్లులకు తరలించకపోవడంతో రైతుకు తీరని నష్టం వాటిల్లిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారే తప్ప వాటి నిర్వహణలోని లోపాలను, రైతుల ఇబ్బందులను పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో ప్రతి ఏటా నష్టం జరుగుతూనే ఉన్న ప్రభుత్వం ముందు చూపుగా వ్యవహరించకపోవడం రైతులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడం జాగ్రత్తలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే నేడు రైతులు తమ పంటలను నీటిపాలు చేసుకోవాల్సిన దౌర్భాగ్య స్థితి నెలకొందన్నారు. ఫలితంగా ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఉత్పత్తులు కళ్ళముందే నీటిపాలై మొక్కలు వస్తున్న ఏమి చేయాలో పాలుపోని స్థితిలో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కళ్ళాల్లో ఉన్న మక్కలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.అధికారులు తక్షణమే స్పందించి నష్టపోయిన పంటలను అంచనా వేసి తగిన పరిహారాన్ని అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ ధారా ప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, సిరికొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మన్నేపల్లి అప్పారావు ఆశయాలను కొనసాగించాలి : తమ్మినేని




**తల్లాడ, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** తల్లాడ మండలం కేశవపురంలో కామ్రేడ్ మన్నేపల్లి అప్పారావు స్మారకార్థం నిర్మించిన స్థూపాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం జండా ఎగురవేసి ఆవిష్కరించారు శిలాఫలకాన్ని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా నారి కొండ అర్జున్ రావు అధ్యక్షతన జరిగినది ఈ సభలో తమ్మినేని మాట్లాడుతూ కామ్రేడ్ మన్నేపల్లి అప్పారావు తాను నమ్మిన సిద్ధాంతం కోసం సమ సమాజ నిర్మాణం కోసం తన కుటుంబం అందించిన ఎర్రజెండా కోసం పార్టీ ఇచ్చిన పిలుపును క్రమశిక్షణతో అమలు చేసి ఈ ప్రాంత పార్టీ నిర్మాణం కోసం చివరి శ్వాస వరకు పనిచేసారని అన్నారు అప్పారావు గారు మృతి పార్టీకి తీరని నష్టం అని అప్పారావు ఆశయాలనుకొనసాగించాలంటే అందరికీ విద్యా వైద్యం ఇల్లు ఇళ్ల స్థలాలు రాజ్యాంగం కల్పించిన హక్కులను సమానంగా అందే వరకు కృషి చేయటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందుతుందని రాజ్యాంగబద్ధంగా ఎన్నికైనటువంటి ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అడ్డదారిలో రాష్ట్రాల్లో అధికారం లోకి వస్తుందని స్వయం ప్రతిపత్తి ప్రభుత్వ రంగ సంస్థలను ఇష్టారాజ్యంగా ఉపయోగించుకుంటుందని ప్రశ్నించే వారిపై దేశద్రోహం కేసులు పెడుతుందని రాజ్యాంగం స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్న మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో తొలగించటమే ప్రస్తుతం మనముందు ఉన్న కర్తవ్యం అందుకే బిజెపి వ్యతిరేక శక్తులతో కలిసి రాజకీయ పోరాటం చేయాల్సిన ఉందని అన్నారు తెలంగాణలో బిజెపిని అడుగు పెట్టకుండా చేయడమే ప్రస్తుతం మన ముందున్న కర్తవ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు జిల్లా సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మండల నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి సేలం పకీరమ్మ నల్లమోతు మోహన్ రావు షేక్ మస్తాన్ నన్నేసాహెబ్, మన్నేపల్లి రామారావు సూరంపల్లి గోపాలరావు పులి వెంకట నరసయ్య కళ్యాణపు కృష్ణయ్య దొబ్బల సురేష్ ఆదూరి జీవరత్నం చల్లా నాగేశ్వరరావు కట్టా వెంకటనారాయణ నారికొండ అమరేందర్ దూల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# నా ఆస్తిని నాకు తెలవకుండా అమ్ముకున్న 'రా'బంధువు

- బోరున విలపిస్తున్న లింగాల వెంకటేశ్వర్లు పార్వతమ్మ.
- నా స్థిరాస్తిని వట్టి కొండ వెంకటేశ్వర్లువద్ద కొనుగోలు చేశానని భూ కబ్జా చేయడానికి కుక్కమూడి మహేష్ నాపై లింగాల వెంకటేశ్వర్లు కుటుంబం పై దౌర్జన్యం.
- అమ్మిన కొన్న లింక్ డాక్యుమెంట్లు కానీ ఎటువంటి ఆధారాలు లేకుండా మాపై దౌర్జన్యం చేస్తున్న దుస్థితి
- పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించినా న్యాయం జరగని దుస్థితి
- పెద్దమనుషులు అని నమ్మితే నా ఆస్తి ఫోను నా వద్ద ఉన్న సొమ్ము గుంజడానికి ప్రయత్నించారు.





**ఇల్లందు, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** ఇల్లందు కరెంట్ ఆఫీస్ ఏరియా బాలాజీ నగర్ లో సోమవారం లింగాల వెంకటేశ్వర్లు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లింగాల వెంకటేశ్వర్లు, భార్య పార్వతమ్మ. మాట్లాడుతూ ఇల్లందు కరెంట్ ఆఫీస్ ఏరియా బాలాజీ నగర్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ పక్క స్థలం ఇంటి నెంబరు 19-105. అను110 గజాల స్థలము నేను అనగా లింగాల వెంకటేశ్వర్ల పార్వతమ్మ 2001వ సంవత్సరంలో మశివాగు నివాసి అయిన ఈసం పార్వతమ్మ (భర్త) వెంకటేశ్వర్లు, వద్ద కొనుగోలు చేసుకున్నము. అట్టి రసీదులు లింక్ డాక్యుమెంట్లు మేము కలిగి ఉన్నాము. అప్పటినుండి ఇంటి పన్ను పంపు టాక్స్ టాక్స్. 07/07/2020 వరకు చెల్లించి ఉన్నాము. ఇట్టి ఆస్తిపై మా ఇరువురికి తప్ప వేరే ఎవరికీ ఎటువంటి అధికారం లేదు. కానీ ఒట్టి కొండ వెంకటేశ్వర్లు. అనే వ్యక్తి కుక్కమూడి మహేష్. అనే వ్యక్తికి అమ్మినాడని కుక్కమూడి మహేష్. మాపై దౌర్జన్యంగా ఒట్టి కొండ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులందరూ మాపై దౌర్జన్యానికి దిగుతున్నారు, ఈ వ్యవహారమై పోలీస్ స్టేషన్ ను సందర్శించిన మాకు ఎటువంటి న్యాయం జరగకపోగా మా పైనే కేసు పెడతామని మమ్ములను భయభ్రాంతులకు గురి చేసిన పరిస్థితి. దీంతో పట్టణ పరిధిలోని కొందరు పెద్దమనుషులను ఆశ్రయించాము, మాకు కొంత సొమ్ము మొత్తం ముట్ట చెబితే మేము దానికి మీకు మద్దతుగా మాట్లాడతాము, లేదంటే ఈ సొమ్ము నీకు సంబంధం లేదని మేమే చెబుతామని బెదిరించిన దుస్థితి, మూలిగే నక్కపై తాటి పండు తాటి పండు పడ్డ చందంగా కొట్టుమిట్టాడుతున్నాము. మేము ఊర్లో లేని సమయంలో అమ్ముకున్నాడని కొన్న వ్యక్తి పలుకుతున్నాడే తప్ప తనుకొన్నట్టుగా ఎటువంటి ఆధారాలు లేవు. ఆయన రాసిచ్చిన డాక్యుమెంట్లు కానీ ఈయన కొన్నట్టుగా డాక్యుమెంట్లు గానీ లేవు. కానీ ఇది నా స్థలమని పెద్ద వయసులో ఉన్న వాళ్ళమని కూడా చూడకుండా మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ మాపైనే దౌర్జన్యాలకు దిగుతున్న దుస్థితి. ఎక్కడ చెప్పుకోవాలో తెలియని దుస్థితిలో సోమవారం విలేకరుల ముందు నా పరిస్థితిని తెలియపరుస్తున్నాను. దీనికి సంబంధించిన అధికారులు స్పందించి శాఖ పరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని చేతులు జోడించి వేడుకుంటున్నాము. ఈ స్థలం నాది అనడానికి మాకు అమ్మిన వారు, వారి, వారసులు ఉన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో మేము మా పేరుమీద లింగాల పార్వతమ్మ పేరు మీద కట్టిన చలాన్లు. ఇంటి పన్ను రసీదులు. మేము పొంది ఉన్నా ము. దయచేసి సంబంధిత శాఖ అధికారులు కలుగజేసుకొని మాకు న్యా యం చేయాలని కోరుతున్నాము.ఇట్టి స్థలంలో గతంలో నేను కట్టిన నా ఇంటిని కూల్చివేసి స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారికి సహకరిస్తున్న వట్టి కొండ వెంకటేశ్వర్లు. కుక్కమూడి మహేష్. లపై చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నాము. అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# న్యాయ సేవలు కలకాలం గుర్తుంటాయి

**– జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్**



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 24 (మనం ప్రతినిధి) :** ప్రజలకు సత్వరమే అందించిన న్యాయ సేవలు వారి మదిలో కలకాలం గుర్తుండి పోతాయని మలిదశ తెలంగాణ ఉద్యమ నేత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ మహబూబాబాద్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా ఆయనను దిండిగాల మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మొక్కను బహుకరించారు. అనంతరం మాట్లాడుతూ న్యాయాన్ని బ్రతికించేందుకు న్యాయమూర్తులు అందించే సేవలు చిరస్మరణీయమని, వందమంది దోషులు తప్పించుకున్న పర్వాలేదు గాని ఒక నిర్దోషి కి దోషిగా శిక్ష పడకూడదనే భావనతో న్యాయ సేవలను కొనసాగించడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో సైతం చక్కటి న్యాయ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి కిషన్, జయరాం తదితరులు ఉన్నారు.

# చదువుతోనే ప్రతి ఒక్కరి అభివృద్ధి

**– కుర్నవల్లి సొసైటీ చైర్మన్ ప్రదీప్ రెడ్డి**



**తల్లాడ, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** చదువుకోవడం ద్వారానే ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందుతాడని కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి అన్నారు సోమవారం కుర్నవల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటరీ కి 10 నెలల జీతాన్ని 50వేల రూపాయలు అందజేశారు, తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలని లక్ష్యంతో ప్రత్యేకంగా ఒక విద్య వాలంటీర్ను ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్నామన్నారు, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా మెరుగైన విద్య అందుతుందని ప్రతి ఒక్కరికి తెలియజేయడం కోసమే తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నానన్నారు, పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేకపోతే ఒక విద్యా వాలంటీర్ ను ఏర్పాటు చేసామన్నారు , ప్రతి విద్యార్థి కూడా కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు , కష్టపడి చదివిన ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు ప్రభుత్వ పాఠశాల బలుపేతానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా విద్యా వాలంటీర్ సుజాతకు పది నెలల వేతనం 50,000 అందజేశారు, అనంతరం ఆమెను సన్మానించారు, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రదీప్ రెడ్డినీ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు శాలువాలు పూలదండలతో ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంబాబు ఉపాధ్యాయులు ఉమా లత, సురేష్ పాల్గొన్నారు

# వివోఏల నిరువధిక సమ్మెకు సంఘీభావం తెలిపిన తాటి



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో కష్టపడుతున్న కార్మికులు కర్షకులు పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు అన్నారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో సమ్మె చేపట్టిన విఓఏలకు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు, ఈ సందర్భంగా వివోఏల తమ సమస్య పరిష్కారానికి మీ వంతు కృషి చేయాలని తాటి వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు విఓఏలు కృషి చేస్తున్నారని,వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం మొండి వైఖరితో ఉందన్నారు, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాలో భానోత్ భీముడు నాయక్ , చెరుకురి రవి, ఇనపనూరి రాంబాబు, చల్ల రమేష్, రాంబాబు, పుల్లయ్య పాల్గొన్నారు.

# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**మధిర, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 5 వ తరగతి పూర్తి చేసి 6 వ తరగతి వెళుతున్న విద్యార్థులకు, యూకేజీ పూర్తి చేసి 1 వ తరగతి కి వెళుతున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం స్కూల్ ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్స్ కరస్పాండెంట్ బి. అంజన బాబు పాల్గొని మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు నిరతం అందుబాటులో ఉంటూ, విలువలతో,ఆట పాటలతో కూడిన ఐఐటి ఫౌండేషన్ విద్యను ఈ ప్రాంతంలో అందిస్తు న్నామనీ, పేద మధ్యతరగతి విద్యార్థులకు శ్రీనిధి పాఠశాల ఒక వరమని అదేవిధంగా కార్పొరేట్ స్కూల్స్ కేవలం హంగు ఆర్భాటాలకే కాని అక్కడ విద్య శూన్యమని అలాంటి పాఠశాలలను గమనించి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మోసపోకండని తెలిపారు, ఈ కార్యక్రమంలో దొండపాటి. సత్యనారాయణ, స్కూల్ డైరెక్టర్ చందు, అద్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తవ్వకాలపై 'ప్రజావాణి'లో ఫిర్యాదు

**– తాగునీటి వసతి కల్పించాలని మొద్దులమడ ప్రజలు వినతి**



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 24 (మనం ప్రతినిధి) :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ జిల్లా అధికారులను ఆదేశించారు . సోమవారం ఐడిఓసి సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతుల దరఖాస్తులు స్వీకరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ ఉంచొద్దని , పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు . ప్రజావాణిలో సమస్యను పరిష్కరించాలని చేసిన దరఖాస్తులు కొన్ని :: భద్రాచలం మండలం , అశోక్ నగర్ కాలనీకి చెందిన బండారు కళావతి భర్త ( లేటు ) వెంకటరామయ్య సారపాకలోని ముస్లిం మైనార్టీ కళాశాలలో నైటాచ్మెన్ ఔట్సోర్సింగ్లో పనిచేస్తూ గతేడాది డిసెంబర్ లో గుండెపోటుతో మరణించారని , భర్త అకాల మరణం వల్ల ఇద్దరు చిన్నపిల్లలతో ఆర్థిక పరిస్థితులు కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్నానని , 10 తరగతి ఉత్తీర్ణత సాధించిన తనకు నాల్గవ తరగతి ఉద్యోగిగా అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం జిల్లా మైనార్టీ అధికారికి , జిల్లా ఉపాధి కల్పన అధికారికి ఎండార్స్ చేశారు . చర్ల మండలం , కొయ్యూరు గ్రామానికి చెందిన దుబ్బరాజు చర్ల మండలంలోని వీరాపురం , సి.కత్తిగూడెం , సుబ్బంపేట , మొగళ్లపల్లి గ్రామాలలో గిరిజన సొసైటీల ద్వారా జరుగుతున్న ఇసుక తవ్వకాలలో నిబంధనలకు తూట్లు పొడుస్తూ యాంత్రాలో తవ్వకాలు చేస్తున్నారని , గిరిజనులకు ఆదాయం సమకూర్చాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని గిరిజనులు పర్యవేక్షణ లేని కారణంగా నీరుకారుతున్నదని , కూలీలలో ఎన్ని క్యూబిక్ మీటర్ల ర్లు ఇసుక తీశారు , కూలీల వివరాలు , ట్రాక్టర్లు నెంబర్లుతో వివరాలు అందచేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని టిఎస్ఎండిసి పిఓను ఆదేశించారు . టేకులపల్లి మండలం , శంభునిగూడెం గ్రామానికి చెందిన కుక్కమూడి సౌజన్య తనకు సొంతింటి స్థలం కలదని , రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు పడకల ఇల్లు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం డి ఆర్ ఓకు ఎండార్స్ చేశారు .

ముల్కలపల్లి మండలం , భగత్ సింగ్ నగర్ గ్రామానికి చెందిన తాళ్ల వీరయ్య తన కూతురు పెండ్లి ఖర్చులకు ఖమ్మం జిల్లా , పెనుబల్లి మండలం , టేకులపల్లి గ్రామానికి చెందిన దారా కిట్టయ్య వద్ద లక్ష రూపాయలు అప్పు తీసుకుని దఫాలుగా మొత్తం చెల్లించానని , అయినప్పటికి కిట్టయ్య వందకు ఐదు రూపాయలు వడ్డీ చొప్పున చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నాడని , వడ్డీ తగ్గించి దఫాలుగా చెల్లించు విధంగా వెసులుబాటు కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు కొరకు పోలీస్ శాఖకు ఎండార్స్ చేశారు .

అశ్వాపురం మండలం , మొండికుంట గ్రామానికి చెందిన కందాళ వెంకటరెడ్డి తనకు తెల్లరేషన్కార్డు రద్దు చేశారని , తిరిగి పునరుద్ధరించు విధంగా చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం జిల్లా పౌర సరఫరాల అధికారికి ఎండార్స్ చేశారు . కొత్తగూడెం మండలం , రామవరం గ్రామానికి చెందిన సుధీష్ణ తెల్లరేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నానని , తనకు తెల్లరేషన్ కార్డు మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు కొరకు జిల్లా పౌర సరఫరాల అధికారికి ఎండార్స్ చేశారు . అశ్వారావుపేట మండలం , మొద్దులమడ గ్రామ పంచాయతీకి చెందిన కట్టా భీమయ్య మరి కొందరు గిరిజనులు పంచాయతీ పరిధిలోని ఉడుములబండ , రాళ్లవాగు , మద్యగుంపు , పెద్దమిద్ది గ్రామాల ప్రజలు త్రాగునీరు లేక వాగులలో చలములు నీరు త్రాగుతున్నామని , వేసవిలో వాగులు ఎండిపోవడంతో నీటి ఎద్దడి ఏర్పడిందని , బోర్లు వేసి చేతిపంపులు ఏర్పాటు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు కొరకు తహసిల్దార్కు ఎండార్స్ చేశారు . ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిరసన దీక్షకు భారీగా హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 24 (మనం ప్రతినిధి) :** టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుద్యోగ నిరసన దీక్షకు మద్దతుగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో సుమారు 100 కార్లతో భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఎడవల్లి కృష్ణ అధ్వర్యంలో సోమవారం ఖమ్మం జిల్లాలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అధ్వర్యంలో జరుగుతున్న నిరుద్యోగ నిరసన దీక్షకు భారీ జన సమీకరణతో 100 కార్లు ర్యాలీని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ఏడవల్లి కృష్ణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక అనేక సమస్యలతో ఇబ్బందులకు గురి అయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, తెలంగాణ రాష్ట్రం వచ్చాక నిరుద్యోగుల భవిత మారుతుందని భావించిన నిరుద్యోగులకు నిరాశే మిగిలిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే నిరుద్యోగుల భవిష్యత్ మారుతుందిని కే సి అర్, మోదీ,అవలంబిస్తున్న నిరంకుశ పాలనను ఎండగడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేస్తున్న మహోత్తర నిరుద్యోగ నిరసన దీక్ష విజయవంతం చేయుటకు ఖమ్మం జిల్లాకు బయల్దేరి వెళుతున్నామనీ టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణతెలిపారు.నాయకులు కార్యకర్తలు,అభిమానులు,నిరుద్యోగులు జై కాంగ్రెస్ జైజై కాంగ్రెస్ అనే నినాదాలతో హోరెత్తించి ముందుకు సాగారు. ఈ కార్యక్రమములో:సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య,పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్,చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్,మాజీ యస్సీ సెల్ అధ్యక్షులు,సీనియర్ మాజీ కౌన్సిలర్ గిన్నరపు నాగేందర్,బీసీ సెల్ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్,బద్ది కిషోర్,సుబ్బా రెడ్డి,పాంచాల నాగభూషణం,జక్కుల శ్రీనివాస్, దాన్ బాద్ సునీల్,పాల్వంచ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా,పాల్వంచ పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు పెంకి శ్రీనివాస్,బత్తుల వెంకటేశ్వరరావు,లోగాని మురళి,సారంగా ఫణి,కలిపాక సత్యనారాయణ, మూర్తి, అక్బర్, రఘు, చంద్రగిరి సత్యనారాయణ,లీగల్ సెల్ నాయకులు అరకల కరుణాకర్,గడ్డిగుట్ట నరేష్, బట్టు గణేష్, భూక్యా శ్రీనివాస్, శనగ లక్ష్మణ్, రెగళ్ల సాయి,కుషాల్, మన్ సింగ్, పెద్దమల్లు నాగేశ్వరావు, గురజాల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాటుడెందుకు.... నరుకుడెందుకు..

**– మొక్కలు నాటడం లో అవగాహన రాహిత్యం**
**– గొప్పల కోసం మొక్కలు నాటి తిప్పల కోసం నరుకుతున్న వైనం**
**– ఇతరులు నరికితే ఫైన్లు వేసిన పరిస్థితి**
**– నేడు వారి నరుకుతుంటే వారికి ఎవరు వేయాల ఫైన్ ప్రశ్నించిన టిడిపి నేతలు**
**– ప్రాణాంతకమైన కోనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలి**
**– డిమాండ్ చేసిన టిడిపి సీనియర్ నాయకులు ముద్రగడ వంశీ, టీఎన్ఎస్ఎఫ్ నేత చందావత్ రమేష్ బాబు**




**ఇల్లందు, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** ఇల్లందు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి సోమవారం టిడిపి నాయకులు ముద్రగడ వంశీ, టీఎన్ఎస్ఎఫ్, రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు. విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లందు మున్సిపాలిటీ హరితహారంలో తమ గొప్పలు చెప్పుకోవడానికి పట్టణ ప్రధాన రహదారుల వెంట మొక్కలు నాటి అవి ఏపుగా పెరగడంతో విద్యుత్ తీగల కు తగులుతున్న కారణంగా అధికారులు నరకడం మొదలు పెట్టారని నాటుడు ఎందుకు నరకడం ఎందుకని టిడిపి పట్టణ సీనియర్ నాయకులు ముద్రగడ వంశీ ప్రశ్నించారు. ఇల్లందు పట్టణ ప్రధాన రహదారి ఇరుకుగా ఉండడం కారణంగా రోడ్డు వెంటనే విద్యుత్ స్తంభాలను గతంలో ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ అధికారులు పాలకవర్గం హరితహారం పథకంలో విద్యుత్ స్తంభాల కిందనే మొక్కలు నాటడంతో అవి చెట్టులా మారి విద్యుత్ సరఫరా అవుతున్న తీగలకు తగులుతున్న కారణంగా నరికి వేస్తున్నారని అవగాహన రాహిత్యం వల్ల అత్యుత్సాహంతో కొనో కార్పస్ మొక్కలు నాటారని నిందించారు. ఇది ఒక తంతు అయితే, పర్యావరణ శాస్త్రవేత్తలు కోనో కార్పస్ మొక్కల వల్ల అనారోగ్య ఇబ్బందులు ఏర్పడతాయని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఈ మొక్కలను పూర్తిగా నరికివేసారని ఇల్లందులో మాత్రం అలానే ఉన్నాయని వాటిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. మండుటెండలో కూడా ఈ చెట్టు నుండి మంచు తుప్పర్ల వలె ఒక రసాయనక పదార్థం మనుషుల మీద పడుతుందని ఇది అత్యంత ప్రమాదకరమని ఈ విషయాన్ని గమనలోకి తీసుకొని మున్సిపల్ అధికారులు పాలకవర్గం యుద్ధ ప్రాతిపదికన ప్రధాన రహదారుల వెంట నాటిన కోనో కార్పస్ మొక్కలు తక్షణమే తొలగించి వాటి స్థానంలో పట్టణానికి ఆహ్లాదం ఆనందం ఆరోగ్యం కలిగించే మొక్కలు నాటాలని లేనిపక్షంలో టిడిపి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా రోడ్డు వెంట చిరు వ్యాపారం చేసుకునే జీవించే వ్యాపార సముదాయాలు మూసుకుపోయి కనీసం షాపులు బోర్డులు కూడా కనపడని స్థితి ఉందని ఈ కారణంగా చిరు వ్యాపారాలు తమ వ్యాపారం సక్రమంగా నడవక ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న వచ్చిన గాలి దుమ్మరానికి చెట్లు కరెంటు తీగలకు తగిలి ఇంట్లో ఉన్నా ఏసీలు, ఫ్యాన్ లు, కాలిపోయాయి అని వీటికి ఎవరు బాధ్యులు అని వారు ప్రశ్నించ్చారు,గతంలో మొక్కలు విరిగిన వ్యాపారులకు వేలలో ఫైన్ లు విధించారాని ఇప్పుడు మున్సిపాలిటీ వారే నరకడం జరుగుతుంది ఇప్పుడు ఫైర్ ఎవరు వేయాలి అని ఎద్దేవా చేశారు. అని పూర్తిగా మొక్కలు నరుకుతున్న మున్సిపాలిటీ పై ప్రజలు కూడా ఫైన్ విధించే రోజు వస్తుందని వారు హెచ్చరించారు, మున్సిపాలిటీకి అవార్డులు తెచ్చుకోవడం కాదు ప్రాణాంతకరమైన ఈ చెట్లనుండి ప్రజలను కాపాడే విధంగా మొదటి స్థానం సంపాదించుకోవాలి కానీ, ప్రభుత్వ స్థలాల్లో మున్సిపాలిటీ స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్ కట్టాడం ద్వారా నెంబర్ వన్ కాదని జీవనోపాధి కోసం వనరులు సృష్టించాలని కోరారు. ఇల్లందు లో ఈ మధ్య కరెంటు పోవడం సహజం అయిపోయింది.

మోనో కార్పస్ చెట్ల వల్ల ప్రజలకు శ్వాస కోసం ఇబ్బందులు వస్తాయి. ఇల్లందు పట్టణ పరిధిలో రోడ్డుకి ఇరువైపులా సెంటర్ డివైడర్ల మధ్యలో పెట్టిన మోనో కార్పస్ చెట్ల వల్ల ప్రజలకు శ్వాసకోశ ఇబ్బందులతో పాటు భూగర్భ జలాలు అంతరించిపోవడం. కనీసం ఈ చెట్లపై ఏ పక్షి వాలదు. అయినా ఇవన్నీ విషయాలు తెలిసిన పాలకవర్గం ప్రజల అనారోగ్య పరిస్థితిని దృష్ట్యా పట్టణంలోని ఈ చెట్లనుంటిని నరికి వేయాలని డిమాండ్ చేస్తున్న సాధారణ పౌరుడు. ఇల్లందు పట్టణ పరిధిలో ఈ మధ్యకాలంలో రాత్రి పూట కరెంట్ లేక పట్టణ ప్రజలు నాన అవస్థలు పడ్డారు. ముఖ్య కారణం పట్టణం లో నాటిన ప్రధాన రహదారి వెబడి గానీ బస్తీలలోగని నాటిన మోనో కార్పస్ మొక్కలు. వీటి కారణంగా పెరిగిన చెట్ల వల్ల ప్రజలకు ఇబ్బందితో పాటు, ప్రజల ఆరోగ్యానికి హానికరమని తెలిసినా తీసివేయ లేదు అంటే ప్రజల అంటే ఎంత ప్రేమో మున్సిపల్ పాలకవర్గనికి తెలియకనే తెలుస్తుంది. తన ప్రగతి ముఖ్యం అనుకునే పాలకవర్గం ప్రజల ఆరోగ్యాల పై శ్రద్ధ పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పుడు ఆ మోనో కార్పస్ మొక్కలు ఏపుగా పెరిగి కరెంటు తీగలను దాటి పోయే దాకా ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ నిద్రోపోతుంది మూడు రోజుల కింద వచ్చిన వడగలికి ట్రిప్ అవుతుంటే నిన్నటి నుండి మొక్కలు కత్తిరించుకుంటు వస్తున్నారు. ముందు ఆ ఎడు పేదో ఎడుస్తే బాగుండేది కదా సమస్య వస్తుందని తెలుసు అయిన నిర్లక్షం బిల్లు కట్టక పోతే కరెంటు అపే ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ వారికి రాష్ట్ర ప్రభుత్వం గర్వంగా 24గంటలు కరెంటు ఇస్తున్నాం అని చెప్పే మాట గుర్తులేదా అటున్న,ఇంకా పోతే మోనో కార్పస్ మొక్కలు ప్రజల ప్రాణలాకి హని అని జీవ రాశికి మనుగడ ఉండదని బుగార్భ జలాలు ఇనికి పోతాయని ఈ మొక్కల వల్ల ప్రజలు శ్వాసకోశ వ్యాధుల భరిన పడతారని తెలీదా అని అడుగుతున్నాం లేదా ఎవరు ఎలా పోతే మాకేంటి అనుకుంటున్నారా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

## – టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి



**మధిర, ఏప్రిల్ 24 (మనం న్యూస్):**
మధిర డివిజన్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పొరుపల్లి నాగేశ్వరరావుతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుండి బదిలీలు,ఏడు సంవత్సరాల నుండి పదోన్నతులు లేక ఉపాధ్యాయులు నైరాశ్యంలో ఉన్నారని, ఎంతోమంది పదోన్నతి పొందకుండానే ఒకే క్యాడర్లో ఉద్యోగ విరమణ చేస్తున్నారని ఆయన అన్నారు.. ప్రభుత్వం చొరవ తీసుకొని న్యాయస్థానం లో ఉన్న సమస్యలను పరిష్కారం చేసి ఈ వేసవి సెలవుల్లోనే బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.317 జీ.ఓ.మూలంగా ఏర్పడ్డ అన్ని సమస్యలను పరిష్కరించాలని, పండిట్/ పిఈటీ ల సమస్యలను పరిష్కరించాలని.. ఉపాధ్యాయుల సంబంధ అన్ని సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఇ-కుబేర్ లో పెండింగులో ఉన్న అన్ని బిల్లులను టోకెన్ నెంబర్ క్రమాన్ని అనుసరించి వెంటనే క్లియర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. 2023 జులై నుండి నూతన పి.ఆర్.సి. అమలు కావాల్సి ఉండగా గత పి.ఆర్.సి. బకాయిలు చెల్లించకపోవడం దారుణమన్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ బిల్లుల చెల్లింపుకు చొరవ చూపాలని ఆయన అన్నారు.ఉపాధ్యాయులకు గొంతుక వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రికలో ఉపాధ్యాయులందరూ చందాదారులుగా చేరాలని, పత్రికను చదవాలని.. పత్రికా సర్క్యులేషన్ పెంచడం కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు..మే నెల 3న, ఉపాధ్యాయ యం యల్ సి అలుగుబెల్లి నర్సిరెడ్డి తో ముఖాముఖి కార్యక్రమం మధిరలో జరుగనున్నదని ఆ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని,గురుకుల, కేజీబివి ఉపాధ్యాయులు కూడా హాజరయ్యేలా చూడాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పొరుపల్లి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మే నెలలో జరిగే ఉపాధ్యాయ ఉద్యమ శిక్షణా తరగతుల్లో పాల్గొనాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ మధిర,ఎర్రుపాలెం అధ్యక్షులు ఏ. వినోద్ రావు, బి.నాగరాజు, పూర్వ జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మణరావు, మధిర మండల ఉపాధ్యక్షులు ఇ వీరయ్య, సిహెచ్ సాధు సమాధానం, డి భాస్కరరావు, వి కొండలరావు, ఎం రాజు, బి చెన్నయ్య, ఎస్ కృష్ణ ఆంజనేయులు, కె రమేష్,చిన్ని, స్వర్గం శ్రీనివాసరావు, మహేంద్ర కుమార్, లోవెల్ కుమార్, సలీం, కరీముద్దీన్, కె బి ఎస్ రాజు, శంకర్, లక్ష్మణ్, చాంద్ పాషా, సీనియర్ నాయకులు, పూర్వ జిల్లా కార్యదర్శి తాళ్ళూరి ఆంజనేయులు, ఆల్ పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి మీరాఖాన్, మధిర డివిజన్ ఉపాధ్యక్షులు మొండ్రు ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలు సరికావు



**ఖమ్మం, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :**
తెలంగాణలో అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపి అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్షా చేసిన వ్యాఖ్యలు సంకుచిత రాజకీయాలకు నిదర్శనమని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ముస్లింలకు వ్యతిరేకంగా విద్వేషపూరిత ప్రసంగాలు చేయడం ద్వారా రాజకీయ లబ్ది పొందేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు. ముస్లిం మైనార్టీ ప్రజల్లో అభద్రతా భావం పెంపొందేలా మాట్లాడటం దేశ విస్తృత ప్రయోజనాలను దెబ్బ తీస్తుందన్న విషయాన్ని గ్రహించాలని కోరారు. ముస్లింలు ఈ దేశ పౌరులేనని, ముస్లిం జనాభాలో చాలామంది అత్యంత నిరుపేదలని, చాలా దుర్భర జీవనం కొనసాగిస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బిసిల మాదిరిగానే వారికి కూడా రాజ్యాంగం వారి సంక్షేమానికి, అభివృద్ధి చెందడానికి రిజర్వేషన్లు కల్పించిందని, రాజ్యాంగబద్ధంగా వారికి కల్పించిన రిజర్వేషన్లను రద్దుచేస్తామని బహిరంగంగా ప్రకటన చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని నున్నా తన ప్రకటనలో తెలిపారు. మొదటి నుండి బిజెపిఆరెస్సెస్ శక్తులు రిజర్వేషన్లకు వ్యతిరేకమని, ఇప్పుడు ముస్లిం రిజర్వేషన్లు రద్దుచేసి, వాటిని ఎస్సీ, ఎస్టీ, బిసి లకు అందచేస్తామని ప్రగల్భాలు మాట్లాడటం విడ్డూరమని అన్నారు. రాజ్యాంగాన్నే మార్చివేసి రిజర్వేషన్లు ఎత్తివేయాలని కేంద్రం చూస్తోందని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని జన గణనలో కుల గణన చేయాలని, కులాల వారి లెక్కలు తీయాలని, అలా తీస్తే బిసి కులాల మధ్య వున్న వ్యత్యాసాలను తొలగించడానికి వీలవుతుందని అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నా చేయడం లేదని విమర్శించారు. నిజంగా బిజెపికి ఓబిసిలపై ప్రేమ వుంటే బిసి రిజర్వేషన్లపై వున్న 50% సీలింగ్ ఎత్తివేయాలని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్ని అప్పనంగా అదాని, అంబాని లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ, దేశ సంపదను దోచి పెడుతుందని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం ప్రజలను నయవంచన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బిజెపి ఇలాంటి ప్రకటనలు చేయకుండా ప్రజల మధ్య చిచ్చు పెట్టే చర్యలు మానుకోవాలని నున్నా తన ప్రకటనలో కోరారు.

# ఆదివాసీ భూ పోరాట నాయకులపై కేసులు పెడితే సహించేది లేదు

## – ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు



**ములకలపల్లి, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :**
ఆదివాసీ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ఎంపీ ఆదివాసీ ఉద్యమాల పోరాట నాయకుడు సోయం బాపూరావు సోమవారం మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీ లోని ఆదివాసీ గూడేనికి సోయంగంగులుగూడెం గ్రామం గా నామకరణం చేయడం జరిగింది. అనంతరం ఎంపీ సోయం బాపూరావు అక్కడ ఉన్న ప్రజలు మరియు నాయకులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని, తక్షణమే సోయం గంగులు గూడెం గ్రామ ఆదివాసీ ప్రజలు కు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసి నీళ్ల మరియు కరెంటు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.మరియు ఆదివాసీ భూ పోరాట నాయకుల పై కేసులు పెడితే సాహించేది లేదని హెచ్చరించారు.మరియు తక్షణమే కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సోయం సత్యనారాయణ ఊకే ముక్తేశ్వరవు, బాడిశ బిక్షం దొర, సోయం చిన్నారి, కొండ్రు పద్మ , కుర్సం రమేష్, శెట్టిపల్లి రజిని బాబు, వెంకటేష్, చుంచు వెంకట్, కల్తీ పాపయ్య, సడియం రాజేశ్వరరావు, పద్దం ప్రభాకర్,సోయం కృష్ణ కుమార్, కొండ్రు శ్రీరాములు,కొండ్రు సత్యనారాయణ, పద్దం నాగరాజు, కొండ్రు పద్మ, ఊకే పెద్దమ్మాయి సడియం వెంకటేష్,తానం లక్ష్మీ వగ్గేల భద్రం రత్తమ్మ, పద్మ,నాగమణి, మరియు ఆదివాసీ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన చిన్నారులకు గిఫ్టులు



**ములకలపల్లి, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిఫ్ట్ ఆఫ్ గివింగ్ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని కొమరం భీమ్ నగర్ గిరిజన గ్రామంలో నివసిస్తున్న గిరిజన చిన్నారులకు ఆట వస్తువులు , తినుబండారాలు మరియు బట్టలు అందించడం జరిగింది.కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన దయాకర్ రెడ్డి



**మధిర, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** మధిర మండలం వంగవీడు గ్రామంలో గ్రామ ఎంపిటిసి బలూరి రామకోటమ్మ జనార్ధన్ రెడ్డి మనుమరాళ్ళ నూతన వస్త్ర అలంకరణ వేడుకకు ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి , ప్రముఖ వైద్యులు జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై చిన్నారులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు యన్నం కోటేశ్వరరావు , వేమిరెడ్డి లక్ష్మారెడ్డి , చీదిరాల వెంకటేశ్వర్లు , కటికల సీతారామి రెడ్డి , యర్రగుంట రమేష్, చాలా లింగారెడ్డి , అమరవాది సత్యనారాయణ రెడ్డి , బండి వెంకటేశ్వర్లు , సత్యనారాయణ రెడ్డి, సంద్రు విజయారావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారం కోసం బీజేపీ రాజ్యాంగ విరుద్ధమైన మాటలు సరికావు

### –మైనార్టీ జిల్లా అధ్య క్షులు ఎండీ యాకూబ్ పాషా

### –మతాల మధ్య చిచ్చు పెట్టడమే బీజేపీ లక్ష్యమా ?



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 24 (మనం ప్రతినిధి) :** అధికారం కోసం బీజేపి రాజ్యాంగ విరుద్ధమైన మాటలతో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రస్తావించడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటన లో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక బాధ్యతాయుతమైన కేంద్ర హోంమంత్రి హోదాలో వున్న అమిత్ షా ముస్లిం మైనారిటీ వర్గాలలో అభద్రతా భావం పెంపొందించేలా మాట్లాడటం దేశ ప్రయోజనాలకు దెబ్బ తీస్తుందని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు. కర్ణాటకలో ముస్లింలకు అమలు అవుతున్న 4% రిజర్వేషన్లను రద్దు చేసి లింగాయత్, వక్కలిగాలకు సమానంగా పంచి అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ది పొందాలని నిర్ణయం తీసుకోటంతో సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసిందని, తాజాగా చేవెళ్ల సభలో బీజేపీ తెలంగాణలో అమలు అవుతున్న 4% ముస్లిం రిజర్వేషన్ లను యస్సీ, యస్టీ, ఓబీసీ లకు పంచుతామనడం వారి అనైతికతకు నిదర్శనం అన్నారు. 2019 లో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లు ముస్లింలకు కూడా విద్యా ఉపాధి రంగాల్లో దేశవ్యాప్తంగా అమలు అవుతున్నప్పుడు తెలంగాణాలో ముస్లిం రిజర్వేషన్ లను ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించారు. బీజేపీ నాయకులు ఏంమాట్లాడుతున్నారో వారికి అర్థం కావటం లేదని , ఇట్టి విధానాలకు స్వస్తి చెప్పక పోతే రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదని అన్నారు.అంతేకాకుండా వచ్చేని తెలంగాణ రాష్ట్రం లో హిందూ-ముస్లింల మధ్య చిచ్చు పెట్టాలని బీజేపీ ప్రయత్నిస్తుందని ఇది మంచి పద్ధతి కాదని హితువుపలికారు.

# ఎమ్మెల్యే చొరవతో నిధుల వెల్లువ

## – గాదెపాడు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**కారేపల్లి రూరల్, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ చొరవతో మండలంలో అభివృద్ధి నిధులు వెల్లువలా వచ్చి పడ్డాయని గాదెపాడు ఎంపీటీసీ భూక్య జాన్సీ నాయక్ అన్నారు. సుమారు రెండు కోట్ల వ్యయంతో గాంధీనగర్ నుండి భూపతి రాయిని చెరువు కట్ట మీదుగా గాదెపాడు వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులను సోమవారం స్థానిక సర్పంచులతో కలిసి ఆమె ప్రారంభించారు. సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ గాంధీనగర్ నుంచి గాదెపాడుకు చేరుకునేందుకు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎంపీటీసీ గా గెలిచిన వెంటనే ఎమ్మెల్యే దృష్టికి ప్రత్యేకంగా తీసుకొని వెళ్ళామని ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రోడ్డు నిర్మాణం త్వరలో పూర్తి కాబోతోంది అన్నారు. ఎంపిటిసి పరిధిలో ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారి మార్గం నుండి గిద్దవారిగూడెం గ్రామం వరకు సుమారు కోటి రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణం ప్రారంభించుకున్నామని, భల్లునగర్ నుంచి ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారి బస్వాపురం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేను కోరడంతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో ఎంపీటీసీ పరిధిని విస్తృతంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. తన ఎంపీటీసీ గెలిచిన తర్వాత గ్రామంలో అభివృద్ధిని ప్రజలందరూ హర్షిస్తున్నారని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణానికి సహకరించిన గ్రామస్తులకు, గ్రామ పెద్దలకు, సామాజిక కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కేలోతు స్వప్న, బిజ్జ రాము, బిఆర్ఎస్ మండల నాయకులు జముల నాయక్, సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సిద్ధం

## – బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 24 (మనం ప్రతినిధి) :** ఏప్రిల్ 27వ తేదీన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా ముందుగా ఏప్రిల్ 25న అన్ని నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహించబడుతున్నాయని, ఈ సమావేశాలు పార్టీ ఇంచార్జ్లు మరియు నియోజకవర్గ ఎమ్మెల్యేల అధ్యక్షతన జరుగుతాయని బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నేటి ఉదయం 8 గంటలకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) జిల్లా కార్యాలయం కొత్తగూడెం నందు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మొదలు కానున్నాయని, ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పార్టీ జెండా ఆవిష్కరణ చేయనున్నారని, జెండా ఆవిష్కరణ కార్యక్రమం పురస్కరించుకుని తిరిగి పినపాక నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, జిల్లా సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు నాయకురాలు, యువజన విభాగ సంఘం నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు, సోదరి సోదరీమణులందరూ



ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిరిబాబు తెలిపారు.

# బావిలో దూకిన భార్యను రక్షించబోయి భర్త, స్నేహితుడు మృతి

## – భౌతికకాయాలను సందర్శించిన ఎమ్మెల్యే కందాళ – దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేత

**నేలకొండపల్లి, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** కుటుంబ కలహాలు నేపథ్యంలో బావిలో దూకిన భార్యను కాపాడబోయి భర్త కర్లపూడి నాగరాజు (22) అతని స్నేహితుడు ఎంద్రాతి జోజి (26) ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి మండలంలోని అప్పలనరసింహపురం గ్రామంలో జరిగింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కర్లపూడి నాగరాజు, భార్య రమణమ్మకు మధ్య ఆదివారం రాత్రి గొడవ జరిగింది. భర్త ప్రవర్తనతో విసిగిపోయి తీవ్ర మనస్తాపం చెందిన భార్య రమణమ్మ కోపంతో ఊరు ప్రక్కన ఉన్న వ్యవసాయ బావిలో దూకి చనిపోయేందుకు వెళ్ళింది. తన భార్య నిజంగానే బావిలో దూకుతుందేమో అనే భయంతో తన స్నేహితుడు ఎంద్రాతి జోజిని పిలిచి జరిగిన విషయం చెప్పాడు. ఇద్దరు కలిసి రమణమ్మను వెతికెందుకు వ్యవసాయ బావుల చుట్టూ తిరిగారు. చివరిగా మరో బావి వద్దకు వెళుతుండగా అప్పటికే బావిలోకి దూకేందుకు వెళ్లిన రమణమ్మ భయంతో బావిలో దూకే సాహసం చేయలేక ఆగిపోయింది. వారి రాకను గమనించిన రమణమ్మ ఒక్కసారిగా బావిలోకి దూకింది. రమణమ్మ బావిలోకి దూకడాన్ని చూసిన వారిద్దరూ ఆమెను కాపాడేందుకు వారు కూడా బావిలోకి దూకారు. బావి సుమారు 20 అడుగుల పైగా లోతుగా ఉండడంతో నాగరాజు దూకిన వెంటనే బావి అడుగుభాగానికి చేరుకొని పైకి రాలేక గల్లంతయ్యాడు. భార్య రమణమ్మ దూకిన వెంటనే ఒక్కసారిగా నీటి పైకి రావడంతో నాగరాజు స్నేహితుడు జోజి ఆమెను ఒడ్డుకు చేర్చి తను మాత్రం ఊపిరాడక బావినీటిలో మునిగిపోయాడు. బావినీటిలో గల్లంతైన నాగరాజు, స్నేహితుడు జోజి మరణించడంతో అప్పలనరసింహాపురంలో విషాదం అలముకుంది. నాగరాజు భార్య రమణమ్మ క్షణికావేశంలో చేసిన పొరపాటు కారణంగా నాగరాజుతో పాటు స్నేహితుడు జోజి కూడా ప్రాణాలు కోల్పోవడంతో



కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. నాగరాజు పెయింటింగ్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తుండగా, జోజి కూలి పనులు చేసుకుంటూ కుటుంబం వెల్లదీస్తున్నాడు. నాగరాజుకు భార్య ఒక కుమారుడు కుమార్తె ఉండగా జోజికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని బాధితు కుటుంబాలను పరామర్శించారు. భౌతిక కాయాలను సందర్శించి పూలమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు మృతుల దహన సంస్కారాలకు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కోటి సైదారెడ్డి, నంబూరి సత్యనారాయణ, వెన్నబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన బాధితులకు పరిహారం వెంటనే చెల్లించాలి



**కారేపల్లి రూరల్, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** మండల వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం కురిసిన గాలి వర్షం బీభత్సానికి పంటనష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని పోలంపల్లి మాజీ సర్పంచ్ టీపీసీసీ సభ్యులు ధారావత్ భద్రు నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కారేపల్లిలో మాట్లాడుతూ రాళ్ల వర్షానికి పోలంపల్లి కోటిలింగాల ప్రాంతంలో సుమారు 120 ఎకరాల వరి పంటలు పూర్తిగా గింజలు రాలిపోయి రైతులకు తీవ్ర నష్టం ఏర్పడిందన్నారు. దీంతోపాటుగా మండల వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులందరికీ పంట నష్టం సర్వే చేయించి త్వరితగతిన ఎకరానికి 30 వేల రూపాయలు పరిహారాన్ని చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. వారితోపాటు మొక్కజొన్న మిర్చి పంటల సైతం వర్షానికి పాడైపోయి తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.

## అకాల వర్షంతో కోల్పోయిన గూడు

### – అపన్నుల కోసం ఎదురుచూపు

**కారేపల్లి, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి మండలంలో పలువురు ఇంటి గోడలు కూలిపోవడం,రేకులు పోవడంతో గూడు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కారేపల్లిలోని భరత్ నగర్ కాలనీకి చెందిన కొడిదల కృష్ణ, గోవింద గ్రామానికి చెందిన బర్మవత్ కృష్ణ బర్మావత్ సైదమ్మ, గుంపెల్ల గూడెంకు చెందిన చెన్నూరి బాబురావు లతోపాటు మరి కొంతమంది ఇల్లు కూలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు ఇంట్లో ఉన్న నిత్యవసర వస్తువులు విలువైన సామాగ్రి తడిచిపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యారు నిత్యం కూలి చేసుకుంటూ జీవనం సాగించే ఇలాంటి పలు కుటుంబాలపై అకాల వర్షం ప్రభావానికి రోడ్డుపై పడ్డారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ఆదు కోవాలని వేడుకుంటున్నారు



## వడగండ్ల వానతో నేల రాలిన ధాన్యం

### – కన్నీటి పర్యంతమైన కౌలు రైతు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** ఆదివారం కురిసిన వడగండ్ల వానతో పొలంలో నిలువున ఉన్న ధాన్యం నేలరాలింది. దీంతో కన్నీటి పర్యంతమైన కౌలు రైతు వ్యధ పలువురిని బాధించింది. వివరాలు ప్రకారం నేలకొండపల్లి రెవెన్యూ పరిధిలోని ఆచార్లగూడెం క్రాస్ రోడ్ బైపాస్ వద్ద 142/4 ,142 / 6 సర్వే నవంబర్లో నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిని ఆచర్లగూడెం గ్రామానికి చెందిన కౌలు రైతు యాతాకుల రత్తయ్య సాగు చేశాడు. పొలంలో 1010 వరి రకం విత్తనాన్ని సాగు చేశాడు. ఆదివారం కురిసిన వడగండ్ల వర్షానికి వరి పొలం నిలువు ఉండగానే 80 శాతం దాన్యం పూర్తిగా రాలి నేలమట్టమయింది. ఆరుగాలం కష్టపడి అందని కాడికి అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ధాన్యం పండించగా చేతికందే సమయంలో ప్రకృతి వైపరీత్యంతో పంట మొత్తం నేలమట్టం కావడంతో కౌలు రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. ఒకవైపు అధిక కౌలు, పెట్టుబడులు వెరసి ప్రకృతి బీభత్సంతో అన్నదాతకు కంటిమీద కునుకు లేకుండా చేశాయి. ఇంత జరుగుతున్న కౌలు రైతు పట్ల ప్రభుత్వానికి కనికరం లేదని కౌలు రైతు రత్తయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. కనీసం కౌలు రైతులకు సైతం రైతుబంధు వర్తింపజేయాలని అనేకమార్లు అధికారులకు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కౌలు రైతులు పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలని, రైతుబంధు వర్తింపజేయడంతోపాటు ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కౌలు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# పేదవారికి ఉచిత వైద్యం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి అమోఘం

**– మడత ఇంటికి తేనీటి విందుకు హాజరైన ఉస్మానియా హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ రఫీ**
**– నెక్కొండ నుండి కొత్తగూడెం వెళుతూ ఇల్లందులో బాల్య మిత్రుడిని సంబ్రమాశ్చర్యంలో ముంచిన డాక్టర్ రఫీ**



**ఇల్లందు, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ పరిధిలోని మడత వెంకట్ గౌడ్ గృహంలో సోమవారం చిన్ననాటి మిత్రుడు మహబూబాబాద్ జిల్లా నెక్కొండ నివాసి అయిన డాక్టర్ రఫీ కడు బీద కుటుంబంలో జన్మించి కష్టనష్టాలను బీదరిక పరిస్థితుల కు ఎదురొడ్డి నిలబడి ఎంబిబిఎస్ డాక్టర్ పట్టాను సాధించాడు ఏది ఏమైనప్పటికీ తన బాల్యాన్ని తాను పడ్డ కష్ట నష్టాలను గురుతెరిగి బీద సాధలను కూడా లేడు తన పరిధిలో ఉన్న వారిని తనకు చేతనైన సహాయం చేస్తూ అటు ప్రజలకు ప్రభుత్వానికి తలలో నాలుక వలె మెలుగుతు నేడు ఉస్మానియా హాస్పిటల్ ఆర్ఎంఓ గా ఎదిగారు అయినా తన బాల్యాన్ని తన స్వగ్రామస్తులను నేటికీ తను మర్చిపోకుండా ఇల్లందు పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ స్వగృహానికి సోమవారం విచ్చేశారు. ఈ సందర్భంగా తన బాల్యమిత్రుడి రాకతో గత కొంతకాలంగా తన మనసు వేదనకు గురైన అంతటినీ మరిచిపోయి తన బాల్య మిత్రుడికి స్వాగతం పలికి శాలువాతో సన్మానించుకున్నారు. ఒకరకంగా చెప్పాలంటే తనను తానే సన్మానించుకున్న ఆనందంగా ఉబ్బితబిబ్బయ్యారు. ఇదే కదా చిన్ననాటి స్నేహం అంటే అని స్నేహానికి చెలికాడా దోస్తీకి సరిజోడా అని ఆనందోత్సాహాల నడుమ తేనేటి విందు కార్యక్రమం నిర్వహించుకున్నారు . ఈ సందర్భంగా డాక్టర్ రఫీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవారి ఆరోగ్య భద్రత పట్ల ప్రత్యేక దృష్టి సారించి గ్రామ స్థాయి నుండిమండల,జిల్లా కేంద్రాలలో వున్న ప్రతి ప్రభుత్వ వైద్య శాలలు ద్వారా ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్న దని ఉస్మానియా హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ రఫీ కొనియాడారు. చిరకాల మిత్రుడు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ఇంటికి సోమవారం తేనీటి విందు కు ఆహ్వానించారని ఆనందం వ్యక్తం చేశారు. అన్ని విభాగాల స్పెషలిస్ట్ లను కూడా నియమించి ప్రభుత్వ వైద్యం పై నమ్మకం కలిగే స్థాయికి సేవలను విస్తృత పరిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు...వైద్య శాఖా మంత్రి హరీష్ రావు వైద్య శాలలో మౌలిక సదుపాయాలు కల్పించేదుకు ప్రత్యేక దృష్టి సారించారని. ఉస్మానియా హాస్పిటల్ కు అనేక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయ అంటే ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అని చెప్పవచ్చు .ప్రతి నియోజకవర్గ కేంద్రం లో కోట్ల రూపాయలతో వైద్యశాలలు అభివృద్ధి చేయటం కాకుండా డయాల్సిసు వైద్య సౌకర్యాలు అందుబాటులోకి తేవడండాక్టర్లను నియమించడం 24 గంటలు వైద్య సేవలు అందించి ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందిస్తున్న దని అన్నారు.రాష్ట్ర రాజధానిలో ప్రైవేట్ కార్పొరేట్ వైద్యశాల లకు ధీటుగా ప్రభుత్వ వైద్యం అందుబాటులోకి తెచ్చారన్నారు. ఉస్మానియా హాస్పిటల్ ను అన్ని వైద్య విభాగాలలో ప్రభుత్వం అభివృద్ధి చేసిందని అన్నారు..ఆయన తన స్వంత గ్రామము నెక్కొండ నుండి సొంత పనిపై కొత్తగూడెం కు వెడుతూ మార్గమాధ్యలో తన చిరకాల మిత్రుడు, నెక్కొండ గ్రామానికి చెందిన మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మడత వెంకట గౌడ్ కుటుంభం ఇల్లందు లో వున్నారని తెలుసుకొని చిరకాల మిత్రుని ఇంటికెళ్ళి కలిసారు.మడత చిన్నానాటి మిత్రుడు రాకతో ఎంతో ఆనందంగా ,సంతోషంగా ఆహ్వానం పలికి కొంతసేపు చిన్న నాటి జ్ఞాపకాలు ,వారి గ్రామానికి చెందిన విశయాలుపై చర్చ జరుపుకొన్నారు. అనంతరం మడత ఎర్పాటు చేసిన అల్పాహారం, స్వీకరించారు అర్ యం ఓ డాక్టర్ రఫీ నీ మర్యాద పూర్వకంగా శాల్వతో సన్నానిచారు.

# ఘనంగా బేబీమూన్ 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు







**ఖమ్మం, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** బేబీమూన్ 'గ్రాడ్యుయేషన్ డే'ను స్థానిక బేబీమూన్ హై స్కూల్ చర్చి రోడ్డు నందు ఘనంగా నిర్వహించారు. ఈరోజు జరిగిన విద్యార్థులు నర్సరీ, ఎల్కేజీ మరియు యూకేజీ తరగతి వరకు అద్భుతమైన నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు బేబీమూన్ విద్యా సంస్థలో విద్యా ప్రమాణాలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయని,వివిధ రకాల కార్యక్రమాలవల్ల ఆత్మ విశ్వాసం, ధైర్యంగా మాట్లాడే నైపుణ్యం పెరుగుతున్నాయని, చిన్న వయస్సులోనే ఇటువంటి నైపుణ్యాలను వెలికి తీయడానికి తగిన విధంగా ప్రోత్సహించడానికి బేబీమూన్ పాఠశాల మంచి అవకాశాన్నిస్తుందని పలు విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బేబీమూన్ పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న మాట్లాడుతూ– విద్యార్థుల ప్రదర్శన, ప్రతిభాపాటవాలను కనపర్చినందుకు వారిని అభినందించారు. బేబీమూన్ సంస్థ గత 44 సంవత్సరాలకు పైగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ, దిని దినాభివృద్ధి చెందుతూ ఎన్నో వేల మంది విద్యార్థిని, విద్యార్థులను పలు రంగాల్లో తీర్చిదిద్ది పలు రంగాల్లో వినూత్న రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగారని, విద్యార్థులను బేబీమూన్ పోటీ ప్రపంచంలోని నూతన ఒరవడికి అనుగుణంగా తీర్చిదిద్దుతూ, చక్కటి శిక్షణను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న, డైరెక్టర్ కేసా భాస్కర్, పాఠశాల మేనేజ్మెంట్ – సుగుణ, కమల్, కల్యాణి, శోబా, ఇంచార్జ్ గ్రేస్ వసుంధర, ఆఫీసు ఇంచార్జీ కృష్ణ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దొంగతనం కేసులలో వ్యక్తికి 10 నెలల జైలు శిక్ష

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 24 (మనం ప్రతినిధి) :** చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు ఇండ్లలో దొంగతనం చేసిన జూలూరుపాడుకు చెందిన కారం నరేష్ కు 10 నెలల జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జుడిష్యల్ ఫస్ట్ క్లాస్ మై స్టేట్( ఇన్చార్జి రెండవ ఆదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్) కాసరగడ్డ దీప సోమవారం తీర్పు చెప్పారు. కేసుల వివరాలు ఇలా ఉన్నాయి. చుంచుపల్లి మండలం బాబు క్యాంపు నివాసి డర్రా నరేష్ తన ఫ్యామిలీ తోటి ఉదయం 8:30కు తన షాప్ కు వెళ్లి మధ్యాహ్నం 1:00 కు భోజనానికి ఇంటికి రాగా, ఇంటి తాళాలు పగలగొట్టి నాగేంద్ర స్వామి వెండి పడగలు అరకిలో నాగేంద్ర స్వామి బంగారు పడగలు రెండు తులాలు చెవి దిద్దులు బంగారు రెండు ఒక తులము మొత్తం విలువ రు. 85000/- గలవి గుర్తుతెలియని దొంగలు దొంగలించారని, రెండవ కేసులో చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగి ఆకుల వెంకటేశ్వర్లు ఇంటిలో 15 జనవరి 2022న తెల్లవారుజామున ఇంటి వెనుక తలుపులు తీయబడి తన పేంటు జేబులోని పదివేల రూపాయలు దొంగిలించాలని, మూడవ కేసులో విద్యానగర్ కు చెందిన ప్రైవేట్ ఎంప్లాయి బాజీ సురేషు 2022 ఫిబ్రవరి 10న సుజాతనగర్కు తన అత్తగారింటికి వెళ్లి తెల్లవారి 11వ తేదీన ఉదయం 10 గంటలకు తిరిగి రాగా ఇంటిముందు తలుపు గడియ పగలగొట్టబడి బీరువా లాకరు పగలగొట్టబడి 20వేల రూపాయల నగదు దొంగలించారని అప్పటి చుంచుపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీరాముల శ్రీనివాస్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు, దర్యాప్తులో జూలూరుపాడు కు చెందిన కారం నరేష్ మూడు కేసులలో నేరం చేసినట్లుగా నిర్ధారించి, ప్రాపర్టీని రికవరీ చేసి నిందితుడిని కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో ప్రతి కేసులో ఆరుగురు సాక్షుల విచారణ అనంతరము కారం నరేష్ పై నేరం రుజువు అయినదని కోర్టు భావించి, పది నెలల కారాగార శిక్ష విధించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపిఓ విశ్వశాంతి నిర్వహించగా, లైజాన్ ఆఫీసర్ హరి గోపాల్, కోర్టు పిసి భానోత్ రామకృష్ణలు సహకరించారు.



# మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలను జయప్రదం చేయండి

**– ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి ప్రవీణ్.**

**ఖమ్మం టౌన్, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26 నుండి 30 తేదీన నిర్వహించే మోడల్ ఎంసెట్ , నీట్ పరీక్ష ను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ మమత రోడ్ లోని సివి రామన్ కళాశాలలో చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి ప్రవీణ్ సీవీ రామన్ కళాశాల చైర్మన్ ఆళ్ల. రవి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే ₹మోడల్ ఎంసెట్ ,నీట్ పరీక్షలు జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ప్రతి సంవత్సరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ పరీక్ష నిర్వహిస్తామన్నారు. దీనికి ప్రముఖ విద్యావేత్త ₹చుక్క రామయ్య గారు కన్వీనర్₹ గా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు పోరాటాలే కాకుండా పోటీ పరీక్షలకు సిద్ధం అయితున్న వారిలో మనో ధైర్యాన్ని నింపేందుకు ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులు దీనిని ఉపయోగించుకోవాలని వారు అన్నారు. పేద విద్యార్థులకు ఎక్కువ డబ్బులు పెట్టి కార్పొరేటు విద్యాసంస్థల్లో చదివే అవకాశం లేక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు,అలాంటి వారి కోసమే మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ నిర్వహించే ఎంసెట్ నీట్ కు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఇది రాయడం వలన చాలా ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. దీనిని అందరు విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. కాంటాక్ట్ నెంబర్లు : 8465813109,9381161263. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్,కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు నాయకులు వీరేందర్ మహేష్, శరత్,వెంకటేష్ రాగిణి, నవ్య, సుమలత,భార్గవి, ఇందు, శ్రావ్య, మాధురి, రమ్య, భవాని₹ తదితరులు పాల్గొన్నారు.

# పేరుపల్లి క్రీడాకారిణికి రాష్ట్ర స్థాయిలో పతకం



**కారేపల్లి రూరల్, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** మండల పరిధిలోని పేరుపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారిణి దుగ్గినేని బ్రాహ్మణి చౌదరి రాష్ట్రస్థాయిలో బంగారు పతకాన్ని సాధించారు. ఈనెల 22 23వ తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ 13 సంవత్సరాల బాలికల విభాగంలో బంగారు పతకం, డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించింది. కారేపల్లి, పేరుపల్లిలోని వెంకటేశ్వర రైస్ మిల్ యజమాని దుగ్గినేని చంద్రశేఖర్ మనవరాలు దుగ్గినేని బ్రాహ్మణి కావడంతో గ్రామస్తులు బ్రాహ్మణి చౌదరి రాష్ట్రస్థాయిలో పతకాన్ని సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# నేషనల్ హైవే పనుల్లో వేగం పెంచాలి

## – అధికారులను ఆదేశించిన కలెక్టర్ గౌతమ్

**ఖమ్మం, ఏప్రిల్ 24 (మనం బ్యూరో) :** నేషనల్ హైవే పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ నేషనల్ హైవే చే ఖమ్మం-దేవరపల్లి 4 వరసల గ్రీన్ ఫీల్ హైవే విస్తరణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెనుబల్లి మండలం ముత్తగూడెం, కారాయిగూడెం, వేంసూరు మండలం వైఎస్ బంజార, చౌడవరం గ్రామాల్లో పర్యటించి, గ్రీన్ ఫీల్ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ని 3 ప్యాకేజీల క్రింద చేపట్టినట్లు తెలిపారు. ప్యాకేజి-1 క్రింద 33.604 కి.మీ. రహదారి రూ. 1,060.97 కోట్ల అంచనాతో, ప్యాకేజి-2 క్రింద 29.513 కి.మీ. రహదారి రూ. 761.35 కోట్ల అంచనాతో, ప్యాకేజి-3 క్రింద 42.119 కి.మీ. రహదారిని రూ. 948.53 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఇట్టి రహదారిలో 7 మేజర్, 30 మైనర్ వంతెనలు, ఒక ఆర్వోబి, 5 ఇంటర్ చేంజ్ ల నిర్మాణాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లింపులు ఉన్నచో వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, యాతర్లపాడు ల్లో ఎర్రచందనం మూల్యాంకనం వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రతి



250 మీటర్లకు అండర్ పాస్ ఏర్పాటు వుండాలన్నారు. పంట భూముల మధ్యలో నుండి రహదారి నిర్మాణం జరిగితే, అట్టి రైతు తన పంట భూమికిరువైపులా సులభంగా వెళ్లేలా ఏర్పాటుచేయాలన్నారు. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్, 2024 నాటికి పనులు పూర్తిచేసి అందుబాటులో వచ్చేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, ప్రాజెక్ట్ రెసిడెంట్ ఇంజనీర్ అమరెందర్, మేనేజర్ దివ్య, క్యాంపు మేనేజర్ మహేష్, బ్రిడ్జి ఇంజనీర్ నారాయణ రావు, క్వాలిటీ ఇంజనీర్ నారాయణ, మండల తహసీల్దార్లు రమాదేవి, నారాయణ, అధికారులు తదితరులు ఉన్నారు.

# తెల్దారుపల్లి పాఠశాలలో చిత్రకళా ప్రదర్శన

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** మండలంలోని తెల్దారుపల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం చిత్ర కళా ప్రదర్శనను పాఠశాల ప్రధానోపాధ్యురాలు ఎల్. పద్మావతీ ప్రారంభించారు.పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు చిత్రలేఖనందు నేర్చుకున్న మెలకువలతో గీసిన చిత్రాలను దాదాపు 100కు పైగా ప్రదర్శించారు.ఈ ఎగ్జిబిషన్లో కాలుష్యం, కరోనా,ప్రకృతి రమణీయం,జాతీయ సమైక్యత, ప్రపంచశాంతి,నీటి సంరక్షణ,చెట్లను నాటడం,విద్యుత్ పొదుపు,ఆడపిల్లల రక్షణ,మన పండగలు, జాతీయ నాయకులు తదితర చిత్రాలను ప్రదర్శించడం జరిగింది. ఈ ఆర్ట్ ఎగ్జిబిషన్ లో తక్కువ ఖర్చుతో కూడిన చిత్రాలను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఉగాది చిత్రకళ ఉత్సవంలో నేషనల్ లెవెల్



ఆన్లైన్ ఆర్ట్ కాంపిటీషన్-2023లో అత్యంత ప్రతిభ కనబరిచిన పాఠశాలకు చెందిన జి.నేహా, పూజిత,లావణ్యలను పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కనకబండి రామారావు, గ్రామ సర్పంచ్ సిద్దినేని కోటయ్య,ఉపసర్పంచ్ శ్రీలత,ఆంధ్ర బ్యాంక్ సొసైటీ కర్షక సేవ సమితి టేకులపల్లి బ్రాంచ్ చైర్మన్ తమ్మినేని విజయలక్ష్మి,గ్రామ పెద్దలు తమ్మినేని వెంకట్రావు,జక్కంపూడి కృష్ణ తదితరులు పాల్గొని చిత్ర కళా ప్రదర్శనను తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్రలేఖన ఉపాధ్యాయుడు పాము నాగేశ్వరరావు,ఉపాధ్యాయులు యాదగిరి, వీరబాబు,రోజా రాణి,శాంతి శ్రీ,పార్వతి,సంధ్య, వెంకటేశ్వర్లు,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కుల మత సామరస్యానికి ప్రతీక ఈద్ మిలాప్

**ఖమ్మం టౌన్, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** గొల్లగూడెం రోడ్ మదురానగర్ 3వ లైన్ మస్జిద్ ఎ – ఆయషా లో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . సమాజంలో సోదర భావం , మానవ నైతిక విలువలు మరియు దైవం భీతి ఏర్పడి సన్మార్గమున నడుచుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయెగ పడుతాయి అని సభకు అద్యక్షుత వహించిన మస్జిద్ ఎ – ఆయషా సదర్ షేక్ అబ్దుల్ రషీద్ అన్నారు . ఈ కార్యక్రమంలో ముఫ్తీ సయిద్ మాట్లాడుతూ మానవులు అందరు సమానులు అని ఒకరినొకరి పట్ల సమ భావం కలిగి వుండలని చేప్పరు . డీసీసీబీ చైర్మన్ మరియు శ్రీ సాయిబాబా టెంపుల్ అద్యక్షులు కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ నేటి సమాజం మరియు యువతరంలో ప్రేమ , దయ , అభిమానం , విలువలతో కూడిన సోదర భావాలు కలగి ఉండాలి లేక పోతే మానవ సమాజం అభివృద్ధి చెందదు కావున ప్రతి ఒక్కరూ వాటిని పెంపోదించుకోవాలని కోరారు .14వ డివిజన్ లోని ప్రజలు అందరు కలిసి మెలసి , బలంగా , ఐక్యమత్యంతో వుంటారని అదే మా బలం అని , అదే మా ప్రత్యేకత అనీ 14 వ డివిజన్ కార్పొరేటర్ కూరాకుల వలరాజు అన్నారు . భారతదేశంలో లౌకికతత్వం కలదని , ప్రజలందరు తమ మతం , సంప్రదాయ లను గౌరవించుకున్నట్లు ఇతర మతాలను సంప్రదాయ లను గౌరవించాలని , లేకపోతే చట్టం ప్రకారం తప్పు చేసినవారి అవుతారని స్థానిక ఖానాపురం హవేలి



సిఐ తుమ్మలపల్లి శ్రీహరి పేర్కొన్నారు . రోజు రోజుకు పరమతసహనం లోపించి సమాజములో ఇంటోలేరాన్స్ పెరుగుతుందని దానిని అరికట్టడానికి యువతరం అప్రమత్తంగా వుండలని లేనిచో మానవులు – సమాజములో ఏర్పాటు వాదం ఏర్పడి అభివృద్ధి మంటకలసిపోతుందని ప్రముఖ న్యాయ నిపుణులు , విద్యావేత్త అసద్ తెలిపారు . ఈ కార్యక్రమంలో ఇతరులు కూడా మాట్లాడుతూ ఇటువంటి ప్రోగ్రామ్స్ మనుష్యలను మెల్కొపుతాయి అన్నారు . ఈ కార్యక్రమ నిర్వహణ కమీటి సభ్యులు ఝఫీ. రహీముద్దీన్ , ఎం.డి. కరీంముల్లాబాజి , షేక్ హుస్సేన్ , షేక్ ఇమాంవలి , షేక్ జానిపాషా , షేక్ ఖాజామియా మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు .

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ బెల్లం ఉమా

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి వారు అభివృద్ధి చెందాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం ఖమ్మం రూరల్ మండలం కాస్నాతండా



గ్రామంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసినా పిఏసిఎస్ వద్ద కొనుగోలు కేంద్రంను ఎంపీపీ బెల్లం ఉమా ప్రాభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం ఏర్పాటు చేసిన ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ బిర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ సూడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి పిఏసిఎస్ ఇంచార్జి చైర్మన్ ఊరడీ హైమావతి మండల రైతు సమన్వకర్త అక్కినపల్లి వెంకన్న పిఏసియస్ డైరెక్టర్ జర్పుల లక్ష్మణ్ నాయక్ స్థానిక ఎంపీటీసీ బానోత్ రామూర్తి కొమరబత్తిని మురళి సీఈఓ మహమూద్ అలీ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు..

# గుట్టలను మింగేస్తున్న మట్టి అక్రమార్కులు

## – విచ్చలవిడిగా అక్రమ తవ్వకాలు

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం లోని పలు గ్రామాల్లో గుట్టల గుట్టలను మింగేస్తున్న మట్టి అక్రమార్కులు విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు వీఆర్ఏ ఓ వీ ఆర్ ఏ అస్తం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటు న్నారు మండలం పరిధి లోని



మహమ్మదాపురం క్రాస్ రోడ్డు ప్రక్కన ఉన్న గుట్టలను తవ్వి అక్రమ మట్టి తవ్వకాలు పట్టపగలే రెవిన్యూ అధికారుల కళ్ళు కప్పి తరలిస్తున్నారు ప్రభుత్వ గుట్టలను గుట్టలకు గుట్టలగా మింగేస్తున్న అక్రమార్కులు మట్టి ని జెసిబి తో కొల్లగొడుతున్నారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి వందలాది ట్రిప్పుల మట్టిని ప్రైవేట్ ఇండ్ల పునాదుల్లోకి తరలిస్తునారు లక్షలాది రూపాయలు విలువజేసే విలువైన మట్టిని అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వం నోట్లో మట్టి కొడుతున్నరు తక్షణమే అధికార యంత్రాంగం మట్టి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజల ఆరోపణలు. యొక్క అక్రమ మట్టితో తవ్వకాలు స్థానిక వీఆర్ఏ ప్రోత్సాహంతో నడుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి

# వివోఏలకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించండి

## – వివోఏల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** సుమారు 30 సంవత్సరాల నుండి గ్రామాల్లో వివోఏలు గా పనిచేస్తూ ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్న వివోఏలకు కనీస వేతన చట్టం ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా



అధ్యక్షురాలు వేల్పుల సుశీల అన్నారు. సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సుమారు 30 సంవత్సరాల నుండి 150 రూపాయలు నుండి ఇప్పటివరకు 3900 వరకు పని చేసుకుంటూ వస్తున్నామని మాకు కనీస వేతనం ఇవ్వకుండా వివోఏ లతో వెట్టిచాకిరి చేయించుకుంటూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వివోఏల కుటుంబాలు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని కుటుంబాలను వారి కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలూరి విజయలక్ష్మి ఏ రాజేశ్వరి కమ్మ కోమిటీ రమాదేవి గంధసిరి ఇందిరా ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్ 50 డేస్ గో టు విలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**మధిర, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** మధిర మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ రాజేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఖమ్మం జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడుతూ 50 రోజులపాటు 100 గ్రామాల పూర్తి కమిటీ నిర్మాణం మరియు ఎస్సీ వర్గీకరణ రాజ్యాధికారం లక్ష్యంగా మాదిగ జాతిని మహాజన కులాలను జాగృతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకపుడి శీను మాదిగ, ఎంఎస్పి మధిర నియోజకవర్గ సీనియర్ నాయకులు మేకల వరయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎరుపాలెం మండలం ఇంచార్జ్ప్రసన్న కుమార్ మాదిగ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

## – జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, ఏప్రిల్ 24 (మనం ప్రతినిధి):** ప్రజా సల్ల పై దరఖాస్తులు ఏవైనా ఉంటే వాటిని త్వరగా పరిష్కారం చేయాలని కలెక్టర్ అధికారులతో అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం.డేవిడ్ లతో కలిసి ప్రజల నుండి పలు సమస్యలపై దరఖాస్తు లను స్వీకరించారు.ఈ సందర్భంగా గార్ల మండలం జండా బజారు కాలనీ వాసులు మిషన్ భగీరథ నీటి కొరకు పైపులైను వేసి ఇంతవరకు నీళ్ళ కనెక్షన్ ఇవ్వలేదని విచారించి మా యొక్క నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. గార్ల మండలం గోపాలపురం గ్రామపంచాయతీకి చెందిన మాలోతు మాన్య ఉపాధి హామీ పథకం భూ అభివృద్ధి పథకంలో భావి మంజూరు కాగా 2011 సం. లో ప్రారంభించి 25 ఫీట్లు తవ్విన తర్వాత రాయి రావడం వలన బ్లాస్టింగ్ కొరకు నా ఆర్థిక సమస్యల వలన అది పూర్తి చేయలేకపోయానని, నా ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా బ్లాస్టింగ్ ఖర్చులు మరియు రాడ్ మెటీరియల్, సిమెంట్, క్రేన్ ఖర్చులు, ప్రభుత్వం ద్వారా ఇప్పించగలరని కోరారు.డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన రావూరి అనంతరావు ములకలపల్లి గ్రామ రెవెన్యు పరిధి లోని 82/అ/2/1 సర్వే నెంబర్లో గల ఎకరం భూమిని కొనుగోలు చేసి అందులోని 20గుంటల భూమిని తన కూతురి పేర గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసి పట్టా అయ్యాక ఇతర వ్యక్తులు అక్రమంగా తన కూతురి పేరుపై ఉన్న భూమిని అక్రమంగా అక్రమించుకున్నారని ఎంక్వైరీ చేసి తన కూతురు పేరుపై ఉన్న భూమికి పాస్ బుక్ ఇప్పించి తగు న్యాయం చేయాలని కోరారు.గార్ల మండలం తహసీల్దార్ బజార్ కు చెందిన నాగటి మల్లమ్మ తను నిరుపేదని 20 సంవత్సరాలుగా ఇద్దరు పిల్లలతో ఒంటరిగా కూలిపని చేసుకుంటూ పిల్లల్ని పోషించుకుంటున్నానని, కిరాయి ఇంట్లో ఉంటున్నానని ఇప్పుడు కిరాయి కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నానని నాకు తాసిల్దార్ బజార్ ఉన్న 125 గజాల స్థలంలో ఇల్లు కట్టుకొనుటకు ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరు చేయాలని కోరారు.మహబూబాబాద్ మండలంలోని బేథోల్ మాన్సింగ్ తండాకు చెందిన భూక్య చందా కురవి మండలంలోని సర్వే నెంబర్ 277 లోని తనకున్న 2 ఎకరాల 20 గుంటల భూమి అక్రమంగా తన పక్కన రైతు తన భూమిలోకి వస్తున్నాడని అందుకు సర్వే చేయించి హద్దులు పెట్టమని స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకుని చాలా రోజులైనప్పటికి ఇంతవరకు హద్దు రాళ్లను ఏర్పాటు చేయలేదని కావున ఇరువురి భూముల కు వాటా ప్రకారంగా హద్దురాళ్ళను నిర్ణయించి తమకు న్యాయం చేయాలి కోరారు.మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ నెల్లికుదురు మండలం మీటియా తండా గ్రామం పంతులు తండా నివాసం రైతుల భూ సమస్యలపై జిల్లా కలెక్టర్ ని కలిసి సమస్యలను వివరించారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన 98 దరఖాస్తులను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# కార్మిక హక్కులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు పోరాటం : ఇఫ్టూ




**కొత్తగూడ, ఏప్రిల్ 24 (మనం న్యూస్ ):** 137 మేడే కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు కొత్తగూడ గూడూర్ గంగారం ఏరియా కమిటీ కార్యదర్శి పసునూరి రాజమల్లు పిలుపు నిచ్చారు. కొత్తగూడ లోని స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కామ్రేడ్ పాలడు కృష్ణ స్మారక భవనంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ ముద్రించిన 137వ మే డే వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పసునూరి రాజమల్లు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే ప్రక్రియలో భాగమే ఐఆర్ కోడ్ తేవడం, ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల వత్తిడితో స్వదేశీ, విదేశీ శక్తులకు ఒక సాధనంగా లేబర్ మార్కెట్ ఫ్లెక్సిబులిటీ కోసం మానిటైజేషన్ పాలసీ ద్వారా విశృంఖలమైన ప్రైవేటీకరణకు పూనుకుంటున్నారని అన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సంఖ్య పెరుగుతోంది. కోట్లాది మంది కార్మికులకు సామాజిక భద్రత, ఉద్యోగ ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మేడే సందర్భంగా గ్రామ గ్రామాలలో హమాలీ ఇటుక బట్టి మిల్లు ఆటో యూనియన్ భవన నిర్మాణ కార్మిక వర్గ ప్రజలు పాల్గొని మేడేను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్మికులు ఆవుల కుమారస్వామి దూపటి శ్రీను ఇక వీరస్వామి మునేందర్ ముడిగే పాపయ్య వాసం వీరస్వామి బాలు రెడ్యా బాలన్న హమాలీ కార్మికులు అంబటి మల్లేష్ మామిళ్ల శ్రీను ఈగం రవి మురళి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## – చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## – రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దు : మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు



**పెద్దవంగర, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** సాయి కృష్ణ ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ స్థానిక సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు ప్రారంభించారు, సోమవారం రోజున మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ప్రవీణ్ రావు మాట్లాడుతూ ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు తొందరపడి తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని మోసపోవద్దని సూచించారు, వర్షాలు ఉన్నందున రైతులు వరి ధాన్య పై టార్పాలిన్లు కప్పుకోని ధాన్యాన్ని తడవనీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనన్నారు, ధాన్యం కాంట అయిన అతి కొద్ది రోజులలోనే రైతుల అకౌంట్లో డబ్బులు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని ఏపిఎం కు సూచించారు, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున రైతులకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు మరియు టెంట్ వేసి నీడ సావుకార్యాన్ని కల్పించాలని కోరారు, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాయిని ఝాన్సీ, ఉప సర్పంచ్ ఎం శ్రీనివాస్, రైతు కోఆర్డినేటర్ మల్లికార్జున చారి, ఏపిఎం నరేంద్ర కుమార్, సిసి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి మురళి, వార్డు సభ్యులు మల్లేష్, సిఎ కామరతి, రైతులు లింగయ్య, యాకన్న, బీరన్న, రమేష్, మల్లేష్, వెంకన్న, కీమా, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

# ఐకెపి వివోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## – ఐనాల పరశురాములు




**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐకెపి విఓఏ ల మహబూబాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షురాలు ఎన్ కృష్ణవేణి అధ్యక్షతన గత ఎనమిది రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి ఈసందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం వెలుగు ప్రాజెక్టు తెచ్చి మహిళ పొదుపు సంఘాలను కలిపి గ్రామ ఐక్యసంఘాలు గా ఏర్పాటు చేసిన సందర్భం నుండి తక్కువ జీతానికి పనిచేస్తున్నారని గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథకం అని పేరు మర్చిందే తప్ప వీరికి ఒరిగింది ఏమిలేదని ప్రస్తుత బిఆరెస్ ప్రభుత్వం ఎనమిది సంవత్సరాలనుండి ఊడిగం చేయుంచుకుంటూ వారిని పేదరికానికి నెట్టిందని మండిపడ్డారు. నిత్యం మహిళ సంఘాలకు, ఐకెపి పై అధికారులకు, బ్యాంకర్స్ కి అనుసందనంగా ఉండి పనిచేస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగభద్రత కల్పించి కనీస వేతనం 26,000/- రూపాయల వేతనం ఇచ్చి తదితర తొమ్మిది రకాల డిమాండ్ లను పరిష్కరించాలని లేని పక్షంలొ ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఐకెపి విఓఏ ల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని బిఎస్పీ కార్మిక విభాగం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఐనాల పరశురాములు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలొ విఓఏ ల మండల నాయకులు జి పవన్ కుమార్, బి లలిత, ఎస్ రోజా, ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి అపార నష్టం



**కొత్తగూడ, ఏప్రిల్ 24 (మనం న్యూస్ ):** మండలం లోని గుండం గ్రామం లో నిన్న ఆదివారం రాత్రి కురిసిన అకాల రాళ్ల వర్షానికి వరిపంట పూర్తిగా నేలకొరిగి దెబ్బ తినడంతో గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మరియు గుండం గ్రామానికి గతంలో వ్యవసాయ భూమి పట్టాలు ఉండేవి ఆ పట్టపాసుపుస్తకాలను రద్దు చేయడంతో కనీసం రైతు బందు కూడా రావడంలేదని అది వచ్చినా కూడా ఎంతో కొంత ఊరటగా ఉండేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ అకాల పంట నష్టానికి మండల అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఒక ఎకరానికి నష్ట పరిహారంగా యాభై వెలరుపాయలు ఇప్పించాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# సీఎంకి పోస్ట్ ద్వారా వినతి పత్రాలు



**మరిపెడ, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వారి ప్రొబేషనరీ పీరియడ్ 4 సం.లు దాటిన కూడా రెగ్యులర్ కాకపోవడంతో వారి నిరసనను గౌరవ సీఎం నీ అడ్రస్ చేస్తూ పోస్ట్ కార్డ్ ద్వారా వారి బాదని తెలియ చేయడం, డిఎస్ఆర్ ఆప్ నీ డిలీట్ చేయడం,ఏప్రిల్ 28 నుండి సమ్మెకు పోవడానికి అనుమతిగ ఎంపిఓ పూర్ణచంద్ రెడ్డి,అనంతరం పోలీస్ స్టేషన్ లో అనుమతి కోరడం జరిగింది.ఈ కార్యక్రమములో జిల్లా బాధ్యులు జక్కుల నరేష్, మండల అధ్యక్షులు దొంతు లెనిన్, కార్యదర్శి గుగులోతు రామోజీ,కోశాధికారి సుమ, దశరథ్, అశోక్, లత, మధుకర్, యమిని, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

## – సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి
## – కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్



**గార్ల, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని బిఆర్ఎస్ పార్టీని మరింత అభివృద్ధి చేయడానికి కష్టపడాలని, కష్టపడే వారికి సముచిత స్థానం లభిస్తుందని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. గార్ల మండల కేంద్రంలోని స్థానిక వర్తక సంఘం భవనంలో సోమవారం నిర్వహించిన విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఇల్లందు పట్టణంలో జరిగే ప్లీనరీ సమావేశానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు కార్యకర్తలే బలం బలంగా ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు ప్రతి సంవత్సరం క్లీనరీ సమావేశం ఏప్రిల్ 27న జరిగేదని అంతకు ముందుగానే ప్రతి నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం జరిగిందని ఆమె వివరించారు. మే 3తారీఖున గార్ల పట్టణంలో మే 16న ముల్కనూర్ గ్రామపంచాయతీలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తామని అధిక సంఖ్యలో కార్యకర్తలను ప్రజలను సమీకరించడంలో ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఇంటింటికీ తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రచారం చేయాలని ఆమె కోరారు. కొండంత జరిగిన అభివృద్ధిని వదిలివేసి ప్రతిపక్షాలు గోరంత ఉన్న సమస్యలను రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. గార్ల మండలంలో పూర్తిస్థాయిలో సిసి బిటి రోడ్ల నిర్మాణం పూర్తవుతుందని ఇల్లందులో జరిగే ప్లీనరీ సమావేశంలో 12 ముఖ్యమైన తీర్మానాలను చేయనున్నట్లు ఆమె వివరించారు .అందులో బయ్యారం ఉక్కు పరిశ్రమ పై ఏకగ్రీవ తీర్మానం చేయనున్నట్లు కెసిఆర్ చేపట్టిన రైతుబంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ డబుల్ బెడ్ రూమ్ పథకాలు మూడోసారి టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కడుతుందని అన్నారు. ఈ నాలుగు సంవత్సరాల్లో కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను బేరీజ్ వేసుకోవాలని ఆమె సూచించారు. ఇంటింటికి కెసిఆర్ అభివృద్ధి ప్రతిఫలం అందిందని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో అత్యధికంగా పోడు పట్టాలు 15 వేలకు పైచిలుకు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు అతి త్వరలో నగరం బాలాజీ తండా బట్టు తండా నగరం పోచారంలో పోడు భూములు పట్టాలను పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు ఒక్క గార్ల మండలంలోని 1546 మంది రైతులు మృతి చెందగా కెసిఆర్ పాలనలో రైతు బీమాను 77 కోట్ల 30 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూడు శివాజీ చౌహన్ సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ ఎంపీటీసీ సంఘం మండల అధ్యక్షుడు శీలంశెట్టి రమేష్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మోతిలాల్ సర్పంచ్ జ్యోతి, సక్రు నాయక్ రైతు సమన్వయ సంఘం కోఆర్డినేటర్ రాధాకృష్ణ మండల నాయకులు భాస్కర్ రావు కోట ఉత్తరయ్య లింగాల ఉమేష్ పల్లెబోయిన లింగయ్య గాజుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగించుకోవాలి

## – ఎంపీపీ ఈదురు రాజేశ్వరి




**పెద్దవంగర, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** మహిళలు స్వశక్తితో ఎదగాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ప్రారంభించారు, సోమవారం రోజున మండలంలోని చిట్యాల గ్రామంలో రైతు వేదిక నందు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ మరియు జెడ్పిటిసి మాట్లాడుతూ అన్ని రంగాలలో పురుషులతో పాటు మహిళలు కూడా సమానంగా హక్కులను పొందే విధంగా మహిళలు ఎవరి కాళ్లపై వారే నిలబడే విధంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేలాగా కుటుంబ పోషణలో తన వంతు పాత్రను వహించే విధంగా ఈ యొక్క కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఉచితంగా శిక్షణ ఇస్తూ పూర్తయిన తర్వాత కుట్టు మిషన్ ను కూడా ఇచ్చి ఆర్థిక వేసులుబాటును కల్పిస్తున్నటువంటి ఈ కార్యక్రమం ఎంతో గొప్పదని దీనిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్, ఏపిఎం నరేంద్ర కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజు సీసీ సుధాకర్, పద్మ, సుజాత, జి సుధాకర్, నాయకులు శ్రీరామ్ సుధీర్, వార్డు సభ్యులు వసంత కొమరవెల్లి బోనగిరి లింగమూర్తి, పరమేష్, ట్రైనర్ శ్రీలత, స్వప్న మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం

## – మన్ కీ బాత్ 100 ఎపిసోడ్ ని విజయవంతంగా నిర్వహించండి
## – వద్దిరాజు రామచంద్రరావు



**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** మహబూబాబాద్ బిజెపి నూతన కార్యాలయం లో బిజెపి జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్ర రావు అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశం లో బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ బిజెపి నాయకుడు పగిండ్ల శ్రీనివాస్ ఏప్రిల్ 19న జిల్లా ఇన్చార్జి అధ్యక్షులపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టడంపై పార్టీకి నష్టం జరుగుతుందని భావించి శ్రీనివాస్ ను సస్పెండ్ చేశాము అని ఆయన వెలిబుచ్చారు. అదేవిధంగా పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్న మంచాల రాధాకృష్ణ ( కంబాలపల్లి) ముల్లంగి ప్రతాప్( మహబూబాబాద్), కట్టోజు గంగాధర్ ( మరిపెడ) ను ఏప్రిల్ 22న బంగారు శృతి అధ్యక్షతన జరిగిన కోర్ కమిటీ మీటింగ్లో సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు అలాగే సస్పెండ్ అయిన వారు సభ సమావేశాల్లో పాల్గొన్న లేదా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఏవైనా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలానే ఈ ఏప్రిల్ చివరి ఆదివారం మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ ప్రతి నియోజకవర్గంలో 100 పోలింగ్ సెంటర్లో ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమం హిందీ తెలుగు మాధ్యమాల్లో ప్రసారమౌతుందని ఆయన వెల్లడించారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**పెద్దవంగర, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు చలివేంద్రాన్ని డిఎస్పి రఘు ప్రారంభించారు, సోమవారం రోజున మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా చలివేంద్రాన్ని డిఎస్పి రఘు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఎండాకాలం దృష్ట్యా వాహనదారులకు, పాదాచారులకు దాహం తీర్చే విధంగా ఎంతో ఉపయోగపడుతుందని దీనిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, నాయకులు శ్రీరామ్ సుధీర్, బొమ్మరబోయిన రాజు, సిఐ సత్యనారాయణ, ఎస్సై రాజు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయ సమావేశం



**మధిర, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** మధిర పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థినిల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం ప్రధానోపాధ్యాయురాలు యన్. స్వప్న అధ్యక్షత ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి వై. ప్రభాకర్, ఏఎంఓ రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఆడపిల్లలకు చదువు ఎంతో ముఖ్యమని ఇల్లాలు చదువు ఇంటికి, దేశానికి వెలుగని, విద్యార్థులకు క్రమశిక్షణ, పట్టుదల ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లలను ఎంతో స్నేహపూర్వకంగా, ప్రేమతోఉండాలని, పిల్లలకు టీవీ మొబైల్ కు దూరంగా ఉంచాలని తెలిపారు. అనంతరం ఈ విద్యా సంవత్సరం చివరోజు కావడంతో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, సామ్రాజ్యం లక్ష్మి, రాజ్యలక్ష్మి, కళావతి, కృష్ణరాణి, వాన శ్రీ తదితరులు పాల్గొన్నారు.



# కొణతం రామచంద్రరావు మృతికి సంతాపం తెలిపిన కట్టా గాంధీ

**మధిర, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** తన భవనం పై విద్యుత్ షాక్ కు గురై అకాల మరణం పొందిన కొణతం రామచంద్ర మృతికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వారి కుటుంబానికి తెలియజేసిన సిపిఎం సీనియర్ నాయకులు కట్ట గాంధీ. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వలన ఈ ప్రమాదం జరిగిందని ఇప్పటికైనా ఆ శాఖ అధికారులు మేల్కొని తక్షణమే ప్రమాదాలకు గురైన ప్రాంతాలకు గుర్తించి విద్యుత్తు లైన్లను సరిచేయాలని డిమాండ్ చేశారు.సంతాపం ప్రకటించిన వారిలో వాసిరెడ్డి సుందరయ్య, వేములమల్లా చారి, పాటిబండ్ల వెంకట్రావు , ఆవుల శ్రీను ,పసుపులేటి రాజారావు సంపసాల శ్రీను ఎల్లమందయ్య కరివేద గంగాధర్ వాసిరెడ్డి మాధవరావు వాసిరెడ్డి పార్థసారథి దేవ బత్తినకొండలరావు మొదలైన వారు హాజరై సంతాపాన్ని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.